




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం 28 నవంబర్ 2025


## మీడియా సెంటర్‌ను ప్రారంభించిన అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి





**ఖమ్మం (సూర్య బ్యూరో):** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా కలెక్టరేట్ మొదటి అంతస్తులోని ఎఫ్ 3 లో ఉన్న డిపిఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ)ను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,

2లో

# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి తుమ్మల లేఖ

-ఖమ్మం-అశ్వారావుపేట రోడ్డును వన్ టైం ఇంప్రూవ్మెంట్ (రెన్యువల్) చేయండి

-కొణిజర్ల, కల్లూరు, పెనుబల్లి, దమ్మపేట జంక్షన్ లను మరియు గ్రామాల పరిధులను ఆధునికరించండి

-4 లైన్లు రహదారి, డివైడర్, సెంట్రల్ లైటింగ్ మరియు డ్రైన్లు మెరుగుపరచాలి

- రిజనల్ ఆఫీసర్ MoRTh కృష్ణ ప్రసాద్ కు సైతం లేఖ రాసిన మంత్రి

-సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి గడ్కరీ మరియు రిజనల్ ఆఫీసర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):** కేంద్ర రహదారి రవాణా & హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. అనంతరం కేంద్రమంత్రి తో ఫోన్లో మాట్లాడిన ఆయన ఖమ్మం-అశ్వారావుపేట జాతీయ రహదారిపై అత్యవసరంగా వన్ టైం ఇంప్రూవ్మెంట్ (రెన్యువల్) పనులు తక్షణమే చేపట్టాలని కేంద్ర మంత్రిని కోరారు. ఇప్పటికే ఈ రహదారి నాలుగు లైన్లుగా విస్తరించేందుకు డిపిఆర్ సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ పనులు ప్రారంభం కావాలంటే సంవత్సరం సమయం పడుతుందని లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ రోడ్డు వర్షాల కారణంగా గుంతలు ఏర్పడి అధ్వానంగా ఉందని ప్రయాణికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి లేఖలో ప్రస్తావించారు. అంతరాష్ట్ర ప్రాధాన్యం కలిగిన ఖమ్మం-అశ్వారావుపేట రహదారి జాతీయ రహదారి 365BBలో భాగమై, రాబోయే NH-365BG గ్రీన్‌ఫీల్డ్ హైవే మార్గంలోనూ ఉండటంతో ఈ మార్గానికి వ్యూహాత్మక ప్రాధాన్యం పెరిగిందని మంత్రి తుమ్మల చెప్పారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడ, వైజాగ్ పోర్టులకు వెళ్లే వాహనాలు మరియు హైదరాబాద్ నుండి ఆంధ్రకు వెళ్లే వాహనాలు కూడా అధికంగా ఈ రహదారినే వినియోగిస్తున్నట్లు తెలిపారు. అయితే ప్రస్తుత రహదారి తీవ్రంగా దెబ్బతినడం, గుంతల వల్ల ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ రోడ్డుకు పునరుద్ధరణ పనులు చేయడం అత్యవసరమని మంత్రి పేర్కొన్నారు.

2లో



2లో

### మొదటి విడత గ్రామ పంచాయతీ

## నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు...

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించాలి

-ఎన్నికల విధుల పట్ల అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

-రఘునాథపాలెం గ్రామ పంచాయతి కార్యాలయంలో మొదటి విడత పంచాయతి ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్







### ప్రతి ఒక్కరికి సంతోషాన్ని కలిగించే

## సంతృప్తికరమైన అభిరుచి అలవాటుగా ఉండాలి....

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-చిన్నప్పటి నుండి తపాలా స్టాంపులను అసక్తిగా సేకరించాను

-వివిధ రకాల స్టాంపులతో దేశ చరిత్ర, సంస్కృతి, ప్రకృతి ప్రతిబింబిస్తాయి

-డి.పి.ఆర్.సి. భవనంలో నిర్వహిస్తున్న ఖమ్మం జిల్లాస్థాయి ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్




2లో

**ఖమ్మం (సూర్య బ్యూరో):** తమకు సంతోషాన్ని కలిగించే సంతృప్తికరమైన అభిరుచి ప్రతి ఒక్కరికి అలవాటుగా ఉండాలని, దాని వలన వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసం, జిజ్ఞాస పెరగడానికి దోహదపడుతాయని జిల్లా కలెక్టర్

# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి తుమ్మల లేఖ

మొదటిపేజీ తరువాయి

**ప్రస్తుత పరిస్థితి అత్యవసర దశలో...**

రహదారిని ఫోర్ లైన్ గా విస్తరించేందుకు DPR సిద్ధం చేసే పనులు ప్రారంభమైనప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా DPR సిద్ధం చేయడానికి మరింత సమయం పడుతుందని మంత్రి తుమ్మల లేఖలో స్పష్టం చేశారు. భారీ ట్రాఫిక్, నిరంతర ప్యాచ్‌వర్క్, నాసిరకం ఉపరితలం కారణంగా NHAI చేసిన మరమ్మత్తులు కూడా ఎక్కువకాలం నిలవడం లేదని మంత్రి తెలిపారు. దీనివల్ల ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

**4 లేన్ల రోడ్డు పూర్తి కావడానికి సమయం...**

4 లేన్ల రోడ్డు ప్రాజెక్టులు పూర్తికావడానికి సమయం పట్టే అవకాశం ఉన్నందున, ప్రస్తుత NH-365BB పై వన్ టైం ఇంప్రూవ్మెంట్ చేపట్టడం తప్పనిసరి అని మంత్రి తుమ్మల లేఖలో స్పష్టం చేశారు. ఈ రహదారిపై NHAI పనులు చేపట్టే సమయంలో ప్రస్తుత ఉపరితలం బలోపేతం చేసి, సౌకర్యవంతంగా మార్చాలని కోరారు.

**జగ్గయ్యపేట-కొత్తగూడెం వయా వైరా జాతీయ రహదారి మంజూరు కొరకు..**

జగ్గయ్యపేట-కొత్తగూడెం వయా వైరా జాతీయ రహదారిని మంజూరు చేయాలని కేంద్ర రహదారుల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ గారిని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హ్యాండ్లూమ్స్ - టెక్స్టైల్స్ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు విజ్ఞప్తి చేశారు. జాతీయ రహదారి 65 మీద ఉన్న జగ్గయ్యపేట నుండి జాతీయ రహదారి 30 మీద ఉన్న కొత్తగూడెం వరకు కొత్త జాతీయ రహదారి ఆమోదం లభిస్తే రెండు ప్రధాన జాతీయ రహదారులు అనుసంధానం కావడంతో పాటు తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలకు వేగవంతమైన, సురక్షితమైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని మంత్రి పేర్కొన్నారు. జగ్గయ్యపేట నుండి బోనకల్, వైరా, తల్లాడ మీదుగా కొత్తగూడెం వరకు ఈ రహదారిని మంజూరు చేయాలని ఆయన కోరారు.ప్రస్తుతం ఈ మార్గం రాష్ట్ర రహదారిగా ఉన్నదని, దీనిని జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేసినట్లయితే భద్రాచలం దర్శనార్థం వచ్చే భక్తులకు కూడా మరింత సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కల్పించవచ్చని మంత్రి తెలిపారు. అంతేకాకుండా, ఈ రహదారి అభివృద్ధి ద్వారా ప్రధాన పరిశ్రమల క్లస్టర్ల మధ్య కనెక్టివిటీ మెరుగుపడటంతో జగ్గయ్యపేట సిమెంట్ పరిశ్రమలు, అలాగే కొత్తగూడెం, పాల్వంచ, అశ్వపురం, మణుగూరు ప్రాంతాల్లోని పరిశ్రమలకు రవాణా సదుపాయాలు గణనీయంగా మెరుగుపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**కొణిజర్ల ,కల్లూరు, పెనుబల్లి, దమ్మపేట జంక్షన్ల మరియు మున్సిపాలిటీ, గ్రామాల పరిధి అభివృద్ధి....**

కొణిజర్ల ,కల్లూరు మున్సిపాలిటీ,పెనుబల్లి, దమ్మపేట (మందలపల్లి) జంక్షన్లలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున వాటిని ఆధునిక ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని మంత్రి గడ్కరిని కోరారు. అలాగే ఈ ప్రాంతాల్లో కొత్తగా నాలుగు వరుసల రహదారి,సెంట్రల్ లైటింగ్, డివైడర్లు, డ్రైనేజీ వ్యవస్థ వంటి ఏర్పాట్లు అత్యవసరమని, కాబట్టి వీటిని వెంటనే మంజూరు చేయాలని మంత్రి తుమ్మల కోరారు.ఇదే అంశంపై మినిస్ట్రీ ఆఫ్ రోడ్స్ అండ్ ట్రాన్స్పోర్ట్ హైవే ల రిజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్‌కూ వేరుగా లేఖ రాసినట్టు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

**ప్రజల భద్రత-జిల్లా కనెక్టివిటీ కోసం తక్షణ చర్యలు తీసుకోవాలి**

ప్రమాదాల నియంత్రణ, రాకపోకల సౌలభ్యం, ఖమ్మం జిల్లాకు నిరంతర రహదారి అనుసంధానానికి ఈ పనులు అత్యంత కీలకమన్న మంత్రి తుమ్మల, అవసరమైన అనుమతులు, నిధులు వెంటనే మంజూరు చేసి తక్షణమే పనులు ప్రారంభించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. దీనికి స్పందించిన కేంద్రమంత్రి తక్షణమే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ప్రతి ఒక్కరికి సంతోషాన్ని కలిగించే సంతృప్తికరమైన అభిరుచి అలవాటుగా ఉండాలి....

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

మొదటిపేజీ తరువాయి





అనుదీప్ దురిశెట్టి అన్నారు.డి.పీ.ఆర్.స భవనంలో గురువారం జిల్లా తపాలా శాఖ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించే ఖమ్మం జిల్లా స్థాయి ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ 2025 ను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు. ఏర్పాటు చేసిన వివిధ రకాల తపాలా స్టాంపుల ప్రదర్శనను విద్యార్థులతో కలిసి అసక్తిగా కలెక్టర్ తిలకించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ చిన్నతనంలో తాను పోస్టల్ స్టాంపులను చాలా ఆసక్తితో సేకరించేవాడినని, స్నేహితులతో తపాలా స్టాంప్ లను మార్చుకొని చాలా పెద్ద కలెక్షన్ పెట్టుకునే వాడినని గుర్తు చేసుకున్నారు. ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ లో పాల్గొన్నడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.చిన్నతనంలో కరీంనగర్ జిల్లాకు చెందిన చాలా మంది ఉపాధి అవకాశాల కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లే వారని, స్నేహితుల పేరెంట్స్ గల్ఫ్ దేశాలకు వెళ్లినప్పుడు అక్కడి స్టాంపులు తీసుకుని రావాలని కోరినట్లు కలెక్టర్ తెలిపారు. స్టాంపుల సేకరణ చాలా సంతోషాన్ని కలిగించిందని, అది ఒక దేశ చరిత్ర, సంస్కృతి, ప్రకృతి, విజ్ఞానం చూపిస్తుందని అన్నారు. ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ పిల్లలకు చాలా ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రతి ఒక్క వ్యక్తికి ఆనందాన్ని కల్గించే ఒక హాబీ తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. హాబీ మన వ్యక్తిత్వం, పరిశోధనతత్వం, ఆత్మవి శ్వాసం, జిజ్ఞాస, క్రమశిక్షణ పెరగడానికి ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రస్తుత జనరేషన్ ఎక్కువ డిజిటల్ వైపు అడుగులు వేస్తుందని, ఔట్ డోర్ యాక్టివిటిస్, స్నేహితులతో బయట ఆడుకోవడం చాలా తగ్గిపోయిందని, దీని వలన లాభాల కంటే నష్టం ఎక్కువగా జరుగుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. పిల్లలు డిజిటల్ ప్లాట్ ఫారం మొబైల్, ఇన్స్టగ్రామ్, ఫెస్బుక్, వాట్సప్, యూట్యూబ్ లలో తక్కువ సమయం గడపాలని కలెక్టర్ సూచించారు.ఫిలాటెలిక్ అలవాటు పోస్టల్ స్టాంపు సేకరణ చాలా ఆనందం కలిగిస్తుందని, మనం కొంచెం శ్రమ పెట్టి సేకరించిన స్టాంపులు లేదా ఇతర హాబీల వలన మనకు అధిక సంతృప్తి వస్తుందని అన్నారు. పోస్టల్ స్టాంపు సేకరణ అలవాటు భవిష్యత్తు తరాలకు అందించాలని కలెక్టర్ కోరారు.అనంతరం జిల్లా పోస్టల్ భీమాపాలసీ పరిహారం చెక్కులను లబ్ధిదారులకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అందజేశారు.ఈ కార్యక్రమంలో తపాలా శాఖ పర్యవేక్షకులు వీరభద్ర స్వామి, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది, సంబంధిత అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# డిప్లొమా కోర్సులకు దరఖాస్తు గడువు డిసెంబర్ 1 వరకు పొడిగింపు...

**- ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శంకర్**

ఖమ్మం (సూర్య బ్యూరో):

డిప్లొమా కోర్సులకు దరఖాస్తు గడువు డిసెంబర్ 1 వరకు పొడిగించడం జరిగిందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. శంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల నందు డిప్లొమా ఇన్ అనస్థీషియా టెక్నీషియన్, డిప్లొమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్ 2 సంవత్సరాల వ్యవధి గల కోర్సులలో 30 చొప్పున సీట్లు ఉన్నాయని, ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.అర్హులైన విద్యార్థులలో మొదటి ప్రాధాన్యత బైపిసి విద్యార్థులకు ఉంటుందని, తర్వాత ఎంపిసి, ఇతర విద్యార్థులకు తదుపరి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. అభ్యర్థులు ముందుగా https://tspmb.telangana.gov.in/ నందు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు ఫారం ప్రింట్ తీసుకొని అవసరమైన ధృవపత్రాలతో కలిపి డిసెంబర్ 1న సాయంత్రం ఐదు గంటల లోపు ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో సమర్పించాలని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మొదటి విడత గ్రామ పంచాయతీ నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు...

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల నిబంధనల ప్రకారం పారదర్శకంగా విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.గురువారం నుండి మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ మొదలైంది. రఘునాథపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చింతగుర్తి, గణేశ్వరం, రఘునాథపాలెం గ్రామాల నామినేషన్లు స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. దాఖలు చేసే నామినేషన్ ప్రతాలను పరిశీలించారు. ఎన్నికల విధులు, బాధ్యతల పట్ల సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే ఎన్నికలకు సంబంధించి నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని, ఏలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.ఎన్నికల విధుల పట్ల అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తర్వాత పోటీ అభ్యర్థుల ప్రకటన, వారికి గుర్తుల కేటాయింపు తదితర అంశాలపై పూర్తి భాద్యతతో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.జిల్లాలోని 7 మండలాలలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో 192 సర్పంచ్, 1740 వార్డు సభ్యుల స్థానాలకు గురువారం నుండి ఈనెల 29 శనివారం వరకు ఉదయం గం.10-30 నిమిషాల నుండి సాయంత్రం 5.00 గంటలకు వరకు కేటాయించిన కేంద్రాలలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరిస్తారని అన్నారు. మొదటి విడుతలో 3వేల సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాటు చేశామని కలెక్టర్ వివరించారు.ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు ఎన్నికల నిర్వహణలో సంపూర్ణ మద్దతు ఎన్నికల సిబ్బందికి అందించాలని, ప్రతి గ్రామంలో ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన మేర అధికారులు, సిబ్బంది, పోలీసు సుమారు 8వేల మంది నియామకం పూర్తి చేశామని అన్నారు.పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలు, ఓటర్ జాబితా వివరాలు సంబంధిత పోటీ చేసే అభ్యర్థులకు సమాచారం అందిస్తామని అన్నారు. నామినేషన్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఎటువంటి ర్యాలీ, ప్రచారాలు అనుమతి లేవని, ఎన్నికల ప్రచార నిమిత్తం ర్యాలీ, సమావేశాల నిర్వహణకు ముందస్తు అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు.ఎన్నికల్లో ప్రలోభాలకు గురి చేసేందుకు అక్రమంగా నగదు, మద్యం తరలిస్తే పట్టుకుని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ వెంట రఘునాథపాలెం మండల తహసీల్దారు శ్వేత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మీడియా సెంటర్ ను ప్రారంభించిన అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

మొదటిపేజీ తరువాయి

ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.జిల్లాలో ఎన్నికల సజావు నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు, ఎన్నికలు సక్రమంగా నిర్వహించడంలో పాత్రికేయులు తమ వంతు పాత్ర పోషించాలని, ఎతికల్ ఓటింగ్, ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరించాలని, ఎన్నికలకు సంబంధించి సరైన సమాచారం ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మీడియా సెంటర్ ద్వారా పాత్రికేయులకు అవసరమైన సరైన సమాచారం సకాలంలో అందించడం జరుగుతుందని, ఎన్నికల సందర్భంగా ఎటువంటి ఊహాగానాలకు చెందిన వార్తలను వెరిఫై చేసుకోకుండా రాయవద్దని అదనపు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఎన్నికల ప్రచారంలో వీడియోలు వినియోగించాలంటే ముందుగా మీడియా సెంటర్ లోని ఎంసిఎంసీ కమిటీని సంప్రదించి అనుమతి తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో డిపిఆర్ఓ ఎం.ఏ. గౌస్, డిపిఓ ఆశాలత, అదనపు పిఆర్వో ఎండి. అయూబ్ ఖాన్, ఎంసిఎంసి కమిటీ సభ్యులు, కార్యాలయ టైపిస్ట్ ప్రవళిక, కంప్యూటర్ ఆపరేటర్లు నవీన్, హరీష్, సిబ్బంది చింతల శ్రీనివాస్ రావు, చావా నారాయణ, తాజుద్దీన్, మంగ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో రాజుకున్న రాజకీయ వేడి

## -మహిళలే మహారాణులు
## - మండలంలో మహిళలకే ప్రాధాన్యత.




పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

పెనుబల్లి మండలంలోని గ్రామాలలో స్థానిక ఎన్నికల వేడి రగులుకుంది. ఎన్నికలు జరిగే 32 పంచాయతీలలో 15 స్థానాలలో మహిళలకు కేటాయించారు. మండలంలోని పలు గ్రామాలలో మెంబర్ల రిజర్వేషన్లు విస్మయానికి గురిచేసిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో డిసెంబర్ 17న జరిగే సర్పంచుల ఎన్నికలకు అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు కసరత్తు ప్రారంభించారు. కొన్ని గ్రామాలలో అధికార పార్టీ కాంగ్రెస్ లో అభ్యర్థులు ఎంపిక కూడా పూర్తయినట్లు సమాచారం. ఒక్కో గ్రామానికి మూడు లేక నాలుగు పేర్లు తయారుచేసి అధిష్టానానికి పంపించి స్థానిక నాయకత్వం సూచన మేరకు అభ్యర్థులను ఖరారు చేసి డిసెంబర్ మూడో తేదీ లోపు దాదాపుగా ఎంపిక పూర్తికానున్నట్లు సమాచారం. మండల పరిధిలోని 32 గ్రామ పంచాయతీలలో జనరల్ స్థానాలు 7, బిసి 3 ,ఎస్సీలు 5 ,ఎస్టీలు 11, మహిళలు 6 రిజర్వుడ్. జనరల్ స్థానాల్లో ఎన్నికల్లో పోటీకి ఆసక్తికరంగా , ఎస్సి, ఎస్టి, బిసి స్థానాల్లోని అభ్యర్థుల ఎంపిక క్లిష్టతరంగా మారింది. మండల పరిధిలోని అన్ని పంచాయతీ లలో అభ్యర్థి లకోసం ఆర్థిక బలం, రాజకీయ బలం, ప్రజాబలం ఉన్నవారికి ఎంపికలు చేస్తున్నట్లు ఆయా గ్రామాల స్థానిక నాయకత్వం తెలుపుతున్నారు. ప్రధాన ప్రతిపక్షమైన బి ఆర్ ఎస్ పెనుబల్లి మండలంలో బలంగా ఉన్న గ్రామాల్లో ఎంపిక ప్రక్రియ కూడా రెండు రోజుల్లో సమావేశాలు నిర్వహించి అభ్యర్థి ఎంపికలు పూర్తి చేయనున్నట్లు సమాచారం. వామపక్ష పార్టీలు కూడా రాష్ట్ర జిల్లా నాయకత్వ ఆదేశాలపై ఆధారపడి ఉంటుందని ఎంపికలు ప్రక్రియ డిసెంబర్ మూడో తేదీ లోపు పూర్తవుతుందని ఆయా పార్టీల నాయకులు తెలుపుతున్నారు. మండలంలో ఎన్నికలు జరిగే గ్రామాలలో ప్రస్తుతం రాజకీయ వేడి ప్రారంభమైంది.

# సింగరేణి మండలంలో నామినేషన్ స్వీకరించు కేంద్రాలు..



సింగరేణి సూర్య మేజర్ న్యూస్


సింగరేణి(కారేపల్లి నవంబర్ 27)సింగరేణి మండలంలోని 41 గ్రామపంచాయతీలకు సంబంధించి 41 సర్పంచ్, 356 వార్డు సభ్యులు నామినేషన్లు 13 కేంద్రాలలో మాత్రమే స్వీకరించటం జరుగుతుందని సింగరేణి ఎంపీడీవో శ్రీనివాసరావు గురువారం విడుదల చేశారు .సింగరేణి, అప్పాయిగూడెం గ్రామ పంచాయ తీలకు సంబంధి చిన నామినేషన్లు సింగరేణి గ్రామపం చాయతీ కార్యాల యంలో స్వీకరిస్తారని తెలిపారు. గేటుకారేపల్లి, రేగులగూ డెం, దుబ్బతండా పంచాయతీల నామినేషన్లు గేటుకారేపల్లి జీపీ కార్యాలయం, కొత్తకమలాపురం, పాతకమలాపురం, గంగారంతండాకు చెందిన నామినేషన్లు కొత్తకమలా పురం పంచాయతీ కార్యాలయం స్వీకరించటం జరుగుతుందన్నారు. పేరుపల్లి,సూర్యతండా, రావోజీతండా జీపీల నామినేషన్ల స్వీకరణ పేరుపల్లి జీపీ ఆఫీస్‌లో ఉంటుందన్నారు. మాధారం,కొత్తతండా, గంపెళ్ళగూడెం, మంగళితండా జీపీల నామినేషన్లు మాధారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో తీసుకుంటారన్నారు. భాగ్యనగర్‌తండా, గుట్టకిందిగుంపు, పోలంపల్లి జీపీల నామినేషన్లు భాగ్యనగర్‌తండా జీపీ కార్యాలయం, సీతారాంపురం, ఉసిరికాయల పల్లి, చిన్నమదెంపల్లి, తొడితలగూడెం జీపీల నామినేషన్లు సీతారాంపురం జీపీ కార్యాలయంలో స్వీకరి చటం జరుగుతుందన్నారు. కోమట్లగూడెం, గాదెపాడు, కొమ్ము గూడెం జీపీల నామినేషన్లు కోమట్లగూడెం జీపీ ఆఫీస్‌లో, మాణిక్యారం, ఎర్రబోడు, మొట్లగూడెం జీపీల నామినేషన్లు మాణిక్యారం జీపీ కార్యాలయంలో స్వీకరిం చటం జరుగుతుందని తెలిపారు. విశ్వనాథపల్లి జీపీ కార్యాలయంలో విశ్వనాథపల్లి, భజ్యా తండా, గిద్దవారిగూడెం, వెంకిట్యాతండాల నామినేషన్లు, రేలకాయలపల్లి జీపీ కార్యాల యంలో రేలకాయలపల్లి, జ్యోతాంతండా, గేటురేలకాయలపల్లి నామినేషన్లు తీసుకోవటం జరుగుతుందన్నారు.

చీమలపాడులో జీపీ ఆఫీస్‌లో చీమలపాడు, నానునగర్ తండా, బోటితండా కి చెందిన నామినేషన్లు, బాజుమల్లాయిగూడెం జీపీలో బాజుమల్లాయిగూడెం, పాటిమీదిగుంపు, టేకులగూడెం జీపీల నామినేషన్లు తీసుకుంటారని ఎంపీడీవో తెలిపారు.

# కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఇన్చార్జిగా మురళి

## - నియామక పత్రం అందజేసిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణిలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్. సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ యూనియన్ కృషి చేస్తుందని తెలియజేస్తూ ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. సత్తుపల్లిలో యూనియన్ బలోపేతానికి కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సత్తుపల్లి ఇన్చార్జిగా గాదే మురళీ కృష్ణను నియమించి నియామక పత్రాన్ని అందజేసిన వైస్ ప్రెసిడెంట్ రజాక్.

రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో కాంట్రాక్ట్ ఉద్యోగులకు సింగరేణి సంస్థ లాభాలలో మొదటి సంవత్సరం 5000 , రెండవ సంవత్సరం 5,500 రూపాయలు ఇప్పించిన ఘనత ఐఎన్టీయూసీ యూనియన్ అని తెలియజేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులందరూ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు క్రాంతి కుమార్, రామారావు, బాలాజీ,పోచం శ్రీనివాస్, మల్లారపు కొమరయ్య, కొలుగూరి వెంకట స్వామి , బాజీ , రవిశంకర్ , ఖాజా , చాంద్ , ఐ వి రెడ్డి , శ్రీధర్ , సురేష్ , శ్రీనివాస్ , సందీప్ , దావూద్ , రాము , రాంబాబు , శ్రీధర్, అఫ్రోజ్, పాషా , రాజశేఖర్, కిరణ్ , గోపి , విజయ్ , శుభానీ ,వీరబాబు, రాజేష్,ప్రసాద్, సత్యం,sk శుభానీ,L శ్రీను లోకేష్, పవన్,k వెంకటేశ్వరావు, రమేష్, ఇతర ముఖ్య నాయకులు , కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా "కంఠమహేశ్వర స్వామి" దేవాలయం కి శంకుస్థాపన

## -భారీగా హాజరైనా గౌడన్నలు





తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-

మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వ ర్యంలో శ్రీ సురమాంబ కంఠమహేశ్వర స్వామి దేవాలయ శంకుస్థాపన కార్యక్రమం కన్నుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని తల్లాడ పురవీ ధులలో శంకు ఊరేగింపు కార్యక్ర మం నిర్వహించారు. అనంతరం శంకుకి పాలాభిషేకం చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించి,అర్చకుడు రాజేష్ వేదమంత్రాలను ఉచ్ఛరి స్తుండగా శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమం కనుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ నీలాద్రి ఆలయ డైరెక్టర్ పెరిక నాగేశ్వరావు (చిన్నబ్బాయ్ ),మాజీ ఉపసర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, మొక్క బసవయ్య,అనుమోలు కృష్ణ,ఇజ్జగాని గోవింద్ రావు,మొక్క కృష్ణ,గుండ్ల నాగయ్య,బొడ్డు వెంకటేశ్వర రావు,రామలక్ష్మణ్,పెరిక కిరణ్,మొక్క సైదులు,సమ్మెట రామక్రిష్ణ,పెరిక అయ్యప్ప,పెరిక శ్రీనివాసరావు (బ్యాంకు ),మొక్క రాంబాబు,పెరిక క్రాంతి, సున్నం తిరుపతి రావు,ఇజ్జగాని రాంబాబుతదితరులు పాల్గొన్నారు.

# బాల రచయిత్రి కొల్లి చంద్రికకు అంతర్జాతీయ గుర్తింపు...

ఖమ్మం (సూర్య బ్యూరో):



ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా ప్రపంచ సాహిత్య వేదిక నవంబర్ 30న ఆన్లైన్లో 13 గంటల పాటు అంతర్జాతీయ బాల రచయితల సమ్మేళనం– బాలసాహిత్య భేరి-2025 ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ విశేషమైన కార్యక్రమంలో పాల్గొనుటకు ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల NSC కాలనీ పదవ తరగతి విద్యార్థిని,బాల రచయిత్రి కుమారి కొల్లి చంద్రిక ఎంపికయ్యారు. కథ,కవిత్వం, గేయం, పద్యం విభాగాల్లో ప్రపంచవ్యాప్తంగా 101 మంది బాల, బాలికలు పాల్గొంటుండగా చంద్రిక కథ విభాగంలో తన కథను మూడు నిమిషాల్లో వినిపిస్తుంది. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ లు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలు , ప్రఖ్యాత బాల సాహితీవేత్తలు, జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులు పాల్గొంటున్న ఈ కార్యక్రమంలో తమ పాఠశాల విద్యార్థినికి అరుదైన అవకాశం కల్పించినందుకు %తానాచీరా% అధ్యక్షులు డాక్టర్ నరేన్ కొడాలి ,తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డాక్టర్ తోటకూర ప్రసాద్ ,సమన్వయకర్త చిగురుమళ్ల శ్రీనివాసుకు కృతజ్ఞతలు. బాలసాహితీవేత్త కవి రచయిత తెలుగు ఉపాధ్యాయులు కొండ్రు బ్రహ్మంగారి ప్రోత్సాహంలో చంద్రికకు ఈ అవకాశం లభించడం ముదావహం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి చావా దుర్గాభవాని తెలిపారు.

# దేవాలయంకు ఎకరం పొలం విరాళం ఇస్తా...!

**- ఐదేళ్ల పాటు ఊరంతా ఇంటి,నీటి పన్ను నేనే చెల్లిస్తా**

**-ఉత్సవాలకు విగ్రహాలు...పండుగ ఖర్చులు భరిస్తా**

**- మోటాపురం సర్పంచ్ అభ్యర్థి మేనిఫెస్టో విడుదల**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



తనను సర్పంచ్ గా గెలిపిస్తే... వీరన్న స్వామి దేవాలయం కు ఎకరం పొలం విరాళంగా ఇస్తానని మోటాపురం సోసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు పేర్కొన్నారు.బుధవారం తన మేనిఫెస్టో ను విడుదల చేశారు.తనను గెలిపిస్తే ఐదేళ్ల పాటు ఊరందరి ఇంటి,నీటి పన్నులు తానే చెల్లిస్తానని అన్నారు.ప్రతీ నెలా ఉచిత వైద్య శిభిరాలు,ఉచిత మందులు,గ్రామం లో ఉన్న ప్రతీ దేవాలయం కు రూ.50 వేల ను ఉత్సవాల కోసం అందిస్తానని అన్నారు. పాఠశాల విద్యార్థులకు పోటీల కు బహుమతులు అందిస్తానన్నారు.బాగా చదివే విద్యార్థులకు సైకిళ్లు ఉచితంగా అందిస్తాన్నారు. పండుగలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తా నన్నారు. అయ్యప్ప మాలాధారణ భక్తులకు నిత్యం అన్నదానం,ప్రతి దసరాకు 100 మందికి వస్త్రాలు పంపిణీ, పదిమంది పేద మహిళలకు కుట్టు మిషన్లు ఉచితంగా అందిస్తానని అన్నారు. సొంత ఖర్చులతో వాటర్ ప్లాంట్ ద్వారా ఇంటింటికీ ఉచిత మినరల్ వాటర్ సరఫరా చేస్తానని అన్నారు. పెళ్లిళ్లు జాతర్లకు అవసరమైన డీజే మైకులను అందిస్తానని అన్నారు. అదేవిధంగా మరణించిన వారికి ప్రీజర్ ను ఉచితంగా అందిస్తామన్నారు. స్మశానానికి వైకుంఠ రథం ఏర్పాటు చేస్తా అన్నారు. పేద కుటుంబాలలో ఆడపిల్లల వివాహానికి చీరే సారే కానుక, వికలాంగులకు ఉచిత ట్రై సైకిళ్లు అందించినట్లు తెలిపారు. తమను సర్పంచిగా గెలిపిస్తే మేనిఫెస్టోను అమలు చేస్తానని మేనిఫెస్టోను సోషల్ మీడియాలో వైరల్ కావడంతో చర్చనీయంగా మారింది.

# ప్రతీ వాహానంను క్షుణ్ణంగా తనీఖీ చేయాలి

**-జిల్లా సరిహద్దు వద్ద చెకోపోస్టులో తనీఖీలు**

**-మండల కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి.యం.యర్రయ్య**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ప్రతీ వాహానం ను క్షుణ్ణంగా తనీఖీ చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ, మండల కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి.యం.యర్రయ్య సూచించారు.జిల్లా సరిహద్దు గ్రామమైన పైనంపల్లి వద్ద ఏర్పాటు చేసిన చెకోపోస్టు ను గురువారం ఆకసిక్మంగా తనీఖీ చేశారు.సిబ్బంది కి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మద్యం,డబ్బు ఇతరత్రా వస్తువులు అక్రమంగా రవాణా చేయకుండా చూడాలని ఆదేశించారు ఎంతటి వారి వాహానం అయినా సరే తనీఖీ చేయాల్సిందేన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జమ్మిబండను అనుకొని వైన్ షాప్ ఏర్పాటు చేయడం దుర్మార్గమైన చర్య

**-బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ శీలం పాపారావు**




**ఖమ్మం (సూర్య బ్యూరో):**

నిబంధనల ప్రకారం బడి , గుడి , మసీద్ , కాలేజ్ , ప్రార్థనస్థలల దగ్గరలో మద్యం షాపులు ఏర్పాటు చేయకూడదని నిబంధనలు ఉన్న అధికార పార్టీ అండదండలతో ఖమ్మం నగరానికి ఎంతో ప్రాశస్త్యం గల హిందువుల పవిత్రస్థలమైన "జమ్మి బండ " ను ఆనుకొని వైన్ షాప్ ఏర్పాటు చేయడం దుర్మార్గమైన చర్య అని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ శీలం పాపారావు అన్నారు . స్థానిక ప్రజలనుండి , భక్తులనుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమౌతున్న వైన్ షాప్ ఏర్పాటుకు ఏ విధంగా పర్మి షన్ ఇచ్చారని ప్రభుత్వ అధికారులను ప్రశ్నించారు . ఇది ఇలాగే కొన సాగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు .

## నూతన వధూవరులను ఆశీర్వధించిన భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

గురువారం కూసుమంచి మండలం కుసుమంచి గ్రామానికి చెందిన అంతోటి రాము సరిత దంపతుల కుమార్తె మేఘనా జాయిస్ ను ఖమ్మం రూరల్ మండలం ఎం వెంకటాయపాలెం గ్రామానికి చెందిన రెంటాల వెంకటేశ్వర్లు సుధా దంపతుల కుమారుడు వివేంద్ర కుమార్ ల వివాహ వేడుక స్థానిక మారెమ్మ తల్లి గుడి దగ్గర లోని అనుమూల దశ్వంత్ రెడ్డి ఫంక్షన్ హాల్ నందు పాల్గొని నూతన వధూవరులు ఇద్దరినీ ఆశీర్వదించి నిండు నూరేళ్లు అష్టైశ్వర్య ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని ప్రార్థించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమంలో వారితోపాటు కుసుమంచి మండల నాయకులు అంతోటి వెంకన్న, కేశిరెడ్డి సురేష్ రెడ్డి , భద్ర చారీ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి పోటీలకు కారేపల్లి మోడల్ విద్యార్థులు..




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణికారేపల్లి నవంబర్ 27)కారేపల్లి పీఎం శ్రీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎస్జీఎఫ్ 69వ రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ప్రతిభ చూపి పథకాలతో పాటు జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఇలియాట్ ప్రేమ్‌కుమార్ తెలిపారు.హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో బీ.పల్లవీ, వీ.ఉదయ్ కిరణ్‌లు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనారని వారు మహారాష్ట్రలో జరుగు జాతీయ పోటీలలో పాల్గంటారన్నారు.రాష్ట్ర స్థాయి పోటీలలో బీ.పల్లవీ, వీ. ఉదయ్‌కిరణ్‌లు బంగారు పతకాలు సాధించగా, స్.సాత్విక్,జీ.యశస్విని, ఎల్.అమూల్యప్రియ ,కే.నిక్షిత, ఎం.భరత్ రజత,పతకాలు,పీ.విఘ్నేష్ కాంస్య పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఇలియాట్ ప్రేమ్‌కుమార్, పీడీ మునా మోహినుద్దిన్ లు అభినందించారు.

## విద్యా సమస్యలపై యూటీఎఫ్ నిరంతర పోరాటం..

**-టెట్ లో మినహాయింపులు ఇవ్వాలి - టీఎస్‌యూటీఎఫ్.. బి రాందాసు**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్ 27)విద్యారంగ సమస్యలపై యూటీఎఫ్ నిరంతరం పోరాటాలు చేస్తుందని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యగర్శి బానోత్ రాందాస్ అన్నారు. గురువారం కారేపల్లి మండలం మాణిక్యారంలో యూటీఎఫ్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వరంగ విద్యాతోనే సామాజిక అసమానతలు తొలగిపోతాయన్నారు. ప్రభుత్వ విద్య రక్షణకు ప్రజలు పోరాటాలకు సిద్దం కావాలన్నారు. ఉద్యోగ,ఉపాధ్యాయుల పీఆర్సీ కమిటీ నివేదికన బహిరంగ పర్చి అమలు కు పూనుకోనాలని డిమాండ్ చేశారు. సర్వీస్ ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నిర్వహించాలని నిర్ణయం సహేతుకం కాదన్నారు. దీనిపై పునరాలోచించాలని డిమాండ్ చేశారు. ఈనెల 30వతేదిన యూటీఎఫ్ జిల్లా కమిటీ విస్రృత స్థాయి సమావేశాలు కల్లూరులో జరగనున్నాయనారు. వాటికి సంబంధించి వాల్ పోస్టర్లను విడుదల చేశారు.ఈకార్యక్రమంలో ల్లా కమిటీ సభ్యులు గుత్తా ఫణికుమార్. మరియు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేవీ కృష్ణారావు, బానోత్ మంగీలాల్, ఉపాధ్యక్షులు బానోత్ సూర్య, ఆర్.నాగలక్ష్మి, కోశాధికారి ఎటుకూరి నాగేశ్వరరావు, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్ మద్దినేని నాగేశ్వరరావు, కార్యదర్శులు సంతులాల్,ఈర్య, రామారావు,నరేంద్ర, భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 28 నవంబర్ 2025

# సరిహద్దు చెక్‌పోస్టులు ఏర్పాటు

## – పరిశీలించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**





ఎన్నికల కోడ్ అమలవుతున్న నేపథ్యంలో మండల సరిహద్దుల వద్ద అధికారులు చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. పెనుబల్లి మండలంలోని ముత్తగూడెం వద్ద ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో అధికారులు చెక్పోస్టను ఏర్పాటు చేశారు. గురువారం కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, మండల తహసిల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీవో అన్నపూర్ణ చెక్ పోస్టుల వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. పోలీసు సిబ్బంది తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశిస్తున్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేపట్టారు. ఎన్నికల నిబంధనను పాటిస్తూ రాకపోకలను సాగించాలని సూచించారు.

# దివ్యాంగుల దినోత్సవంను ఘనంగా నిర్వహించాలి

## –టీడీ.జేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



దివ్యాంగుల దినోత్సవం ను ఘనంగా నిర్వహించాలని టీడీ.జేఏసీ చైర్మన్ పీ.వీ. చలమయ్య సూచించారు.మండల కేంద్రంలో గురువారం సంఘం సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...వచ్చే నెల 3 న జరిగే ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పలు కార్యాక్రమాలు చేపట్టాలని సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికలలో దివ్యాంగుల కు 5 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోరారు.కాంగ్రెస్ మేనిఫెస్టో లో దివ్యాంగులకు ఇచ్చిన హామీని అమలు చేయకపోవటం బాధాకరమని పేర్కొన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు దివ్యాంగులు పోటీ చేసిన చోట ఇతరులు పోటీ చేయకుండా చూడాలని కోరారు.ఈ సమావేశంలో సంఘం నాయకులు నాగేశ్వరరావు, వీరన్న ,పుల్లయ్య, రమాదేవి,అనిత,వర్ష, నాగలక్ష్మి,వేణు, మురళీధర్, సురేష్. బ్రహ్మయ్య,కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ,శ్రీను, రామారావు,రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులు శ్రీకాంత్ - స్రవంతిని ఆశీర్వదించిన

## -పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ -బచ్చలకూరి నాగరాజు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధిలోని కోరట్ల గూడెం గ్రామం లో బచ్చలకూరి వెంకయ్య - ఉప్పలమ్మ కుమారుడు శ్రీకాంత్ స్రవంతి వివాహానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గం సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈరోజు నుంచి నూతన వధూవరులను దేవుడు చల్లగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొత్తపల్లి సుబ్బయ్య,వడ్లమూడి వెంకటేశ్వర్లు,బంధువులు,స్నేహితులు, రక్తసంబంధితులు,పెళ్లి కుమారుడు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం.. ఎంపీలతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి హాజరైన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి

## - కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్న పలు సమస్యలపై చర్చ

## - డోర్నకల్- మిర్యాలగూడ ప్రత్యామ్నాయ రైల్వే లైన్ సహా.. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అంశాలను ప్రస్తావించిన రామసహాయం






**హైదరాబాద్: సూర్య మేజర్ న్యూస్:**

కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్న పలు అంశాలకు సంబంధించి గురువారం సాయంత్రం ప్రజా భవన్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు తెలంగాణ ఎంపీలతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి 9వ షెడ్యూల్లో సవరణ కోసం పార్లమెంట్ లో చర్చ తీసుకు రావలసిందిగా, ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రధానిని కలిసేందుకు సిద్ధంగా ఉన్నామని, పార్లమెంట్ సమావేశాల సందర్భంగా.. తెలంగాణ ఎంపీలకు అవసరమైన సమాచారాన్ని నిమిషాల్లో అందించేందుకు ఢిల్లీలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామని, కేంద్రానికి సంబంధించి 12 శాఖలపై.. 47 అంశాలను గుర్తించినట్లు డిప్యూటీ సీఎం వివరించారు.ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అంశాలు ప్రస్తావించిన ఎంపీ రామసహాయం పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల మీదుగా వెళ్లనున్న డోర్నకల్– మిర్యాలగూడ రైల్వే అలైన్మెంట్ మార్చాలని, ప్రత్యామ్నాయంగా పాపటపల్లి, కురవి, మరిపెడ మీదుగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని గతంలో పలుమార్లు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సమీక్ష సమావేశంలో తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గురుకులాల మంజూరు ప్రక్రియ జాప్యాన్ని పరిష్కరించాలని, ఇంకా.. ఉభయ జిల్లాల్లో జాతీయ రహదారుల సమస్య తీర్చాలని కేంద్ర మంత్రుల దృష్టికి గతంలో తీసుకెళ్లినట్లు వివరించారు.



# రామచంద్రాపురం సర్పంచ్ అభ్యర్థిగా షేక్ రిజ్వాన

## - ప్రజల ఆమోదంతో ప్రకటించిన ఎమ్మెల్యే రాగమయి





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలంలో పంచాయతీ ఎన్నికల సందడి మొదలయ్యింది. పెనుబల్లి మండలం రామచంద్ర గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి షేక్ కరీముల్లా సతీమణి షేక్ రిజ్వాన పేరుని ప్రజల ఆమోదంతో ఖరారు చేసి సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించారు. శాసన సభ్యులు డాక్టర్ మట్ట రాగమయి తో కలిసి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచార పర్వాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రామచంద్రపురం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఎమ్మెల్యే రాగమయి కాంగ్రెస్ కండువా కప్పి పలువురిని స్వాగతం పలికారు. సర్పంచ్ అభ్యర్థి షేక్ రిజ్వానాను భారీ మెజారిటీతో గెలిపించాలని రామచంద్రాపురం గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజు బోయిన కోటేశ్వరావు, షేక్ కరిముల్లా,చీకటి రామారావు, అలుగోజు చిన్నస్వామి, ఏరుగట్ల, రామచంద్రపురం గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో మొదలైన సర్పంచ్ నామినేషన్లు

**ఎర్రుపాలెం, మేజర్ న్యూస్ :-**



డిసెంబర్ 11న జరిగే తొలి విడత గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ల ప్రక్రియ గురువారం నాడు ప్రారంభమైనవి. జమలాపురం సర్పంచ్ కి 2 నామినేషన్లు,ములుగుమాడు సర్పంచ్ 1, పెగళ్ళపాడు సర్పంచికి 1, గుంటుపల్లి గోపవరం వార్డు మెంబరు 1, నామినేషన్లు వచ్చినట్లు అసిస్టెంట్ డిస్టిక్ ఎలక్షన్ అథారిటీ, ఎంపీడీవో బి. సురేందర్ తెలిపారు.

# పల్లె పంచాయతీ ఏమంటోంది... అధికారం ఎవరి సొంతం కాబోతోంది?

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

గ్రామాలు మన దేశానికి వెన్నెముక లాంటివి.. ఎందుకంటే ఎంత పెద్ద ఆకాశ హర్మ్యం కైనా కింద వున్న పునాదే కీలకం.. అది సరిగా వుంటేనే భవనం నిలబడుతుంది. దేశం సుభిక్షంగా, పటిష్టంగా, పురోగామ పథంలో పయనించాలంటే గ్రామాలు బాగుండాలి. పంచాయతీల పరిపాలన బాగుండాలి. మరి తాజాగా మోగిన పంచాయతీనగారాతో తెలంగాణ మరో రాజకీయ సంగ్రామం మొదలుకాబోతోందా... రచ్చబండ రాజకీయాలు ఏం చెబుతున్నాయి? తెలంగాణలో పంచాయతి ఎన్నికల నగారా మోగింది. ఎన్నికల షెడ్యూల్ రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఈనెల 11,14,17 తేదీల్లో మూడు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏరోజుకు ఆరోజే ఓటింగ్ అయిపోయిన వెంటనే కౌంటింగ్ మొదలు కానుంది. మొత్తానికి తెలంగాణ పల్లెల్లో రచ్చబండ రాజకీయాలు హీటెక్కిస్తున్నాయి.పంచాయతీ ఎన్నికల ప్రత్యేకత ఏంటి? సర్పంచి పదవి కోసం పోటీ చేసే అభ్యర్థులు ధారవతు ఎలా ఉంటుంది? ఎంత ఉంటుంది. ఈసారి నోటా ఓటు ఉంటుందా? గ్రామ రాజకీయం ఏం చెబుతుంది.. గ్రామ పంచాయతీలకు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో . పంచాయతీ ఎన్నికలను బ్యాలెట్ పేపర్ల పద్ధతిలో నిర్వహించనుండటంతో పాటు ఈసారి పంచాయతీ ఎన్నికల బ్యాలెట్ పత్రాల్లో నోటా గుర్తు కూడా ఉంటుంది. ఉపసర్పంచ్‌ను చేతులు ఎత్తడం ద్వారా పాత పద్ధతిలోనే ఎన్నుకుంటారు. ఏదైనా కారణంతో ఉప సర్పంచ్ ఎన్నిక అదే రోజు సాధ్యంకాకుంటే మరుసటి రోజు




నిర్వహిస్తారు. ఇటు రాజకీయ నాయకులు ఎత్తులు, పొత్తులతో వ్యూహరచనలు చేస్తున్నారు. గ్రామాల్లో జరిగే ఈ ఎన్నికలు స్థానిక రాజకీయ నాయకుల వ్యక్తిగత ప్రతిష్ఠ, పలుకుబడిలతో ముడిపడి ఉండటంతో గెలుపుని సవాల్‌గా తీసుకొని పనిచేయాల్సిన పరిస్థితి ఉంది. పంచాయతీ ఎన్నికలు రావడంతో వేడి మీద వేడి అన్నట్లుగా పల్లెల్లో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ఇక సర్పంచ్ పదవి కోసం పోటీ చేసే జనరల్ అభ్యర్థి 2,000, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు రూ.1000 డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. వార్డు సభ్యులైతే.. జనరల్ అభ్యర్థులు రూ.500, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు రూ.250 డిపాజిట్ చేయాల్సి ఉంటుంది.





గురువారం జిల్లాకు వచ్చిన స్థానిక సంస్థల ఎన్నికల సాధారణ పరిశీలకులు ఖర్తడే కాళిచరణ్ సుదామ రావు, ఐఏఎస్, కార్యదర్శి, టిజి బయో డైవర్సిటీ బోర్డ్ ను ఎన్ఎస్పి గెస్ట్ హౌజ్ లో మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

# 4లేబర్ కోడ్లను రద్దు చేయాలి



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక 4లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపుమేరకు గురువారం ఇల్లెందు జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య కు గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం(ఐ ఎఫ్ టి యు)ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈకార్యక్రమంలో జి ఎల్ బి కే ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల శ్రీనివాస్,పోశం బాబు,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కొక్కుసారంగపాణి, ఏరియా కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు రావూరి ఉపేందర్ రావు,డి.మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఐదు గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ పోటీ

## -సిపిఐ జిల్లా నాయకుడు కర్నాటి భాను ప్రసాద్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 5 గ్రామాల్లో సిపిఐ పోటీలో ఉంటుందని జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ అన్నారు.గురువారం సిపిఐ మండల కార్యవర్గ సమావేశంను కర్నాటి కృష్ణయ్య భవనంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా నాయకుడు భాను ప్రసాద్ మాట్లాడుతూ... గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ ఐదు గ్రామ పంచాయతీలో పోటీ చేస్తుందని తెలిపారు. భైరవునిపల్లి,అజయ్ తండా,సదాశివపురం,కొత్త కొత్తూరు,తిరుమలాపురం గ్రామాలలో సిపిఐ పోటీలో ఉంటుందని తెలిపారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్య పై పోరాటం చేసే పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శి మాలోతు అయోధ్య, కార్యవర్గ సభ్యులు పాలపాటి అశోక్, అనంతపుల్లయ్య,చావా గణపతి రావు,మేకల పుల్లయ్య,చిర్ర ప్రసాద్, రంజిత్,వల్లాల కృష్ణ పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కాలనీ వద్ద అభయ ఆంజనేయ స్వామి విగ్రహావిష్కరణ

**ఎరుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



మండల కేంద్రం ఎర్రుపాలెంలోని జర్నలిస్టుల కాలనీ వద్ద శ్రీ అభయ ఆంజనేయస్వామి విగ్రహాన్ని గురువారం ఎర్రుపాలెం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆంజనేయస్వామి విగ్రహానికి ఉదయం నుండి పురోహితులు కొత్తూరు సీతయ్య శాస్త్రి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు,గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో ఈ విగ్రహ ప్రతిష్ట పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.విగ్రహ దాత యరమల పూర్ణచంద్రారెడ్డిని మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంల మధిర మార్కెట్ కమిటీ ఛైర్మన్ బండారు నరసింహారావు, చావా రామకృష్ణ బొగ్గుల గోవర్ధన రెడ్డి,కంచర్ల వెంకట నరసయ్య, కడియం శ్రీనివాసరావు ఎస్ కే ఇస్మాయిల్,మల్లెల లక్ష్మణరావు,గూడూరు వెంకటేశ్వర రెడ్డి,దివ్వెల వీరయ్య,నూతక్కి నరసింహారావు,శీలం కవిత,దేవరకొండ శ్రీను, రాజీవ్ గాంధీ, పాల్గొన్నారు.

# సరిహద్దు చెక్పోస్టులు ఏర్పాటు

## - పరిశీలించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**



ఎన్నికల కోడ్ అమలవుతున్న నేపథ్యంలో మండల సరిహ ద్దుల వద్ద అధికారులు చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. పెనుబల్లి మండలంలోని ముత్త గూడెం వద్ద ఆంధ్ర తెల ంగాణ సరిహద్దు ప్రాంతంలో అధికా రులు చెక్పోస్టను ఏర్పాటు చేశా రు. గురువారం కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, మండల తహసిల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీవో అన్నపూర్ణ చెక్ పోస్టుల వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. పోలీసు సిబ్బంది తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశిస్తున్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేపట్టారు. ఎన్నికల నిబంధనను పాటిస్తూ రాకపోకలను సాగించాలని సూచించారు.

# సర్పంచ్,వార్డు మెంబర్లు నామినేషన్లు

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



స్థానిక సంస్థల ఎన్నికల పర్వం ప్రారంభం ఊపందు కున్న నేపథ్యంలో గురువారం పలు గ్రామా లలో నుండి సర్పంచి అభ్యర్థులుగా వార్డు మెంబర్లుగా నామినేషన్ దాఖలు చేశారు. కొనిజర్ల అమ్మపాలెం చిన్నగోపతి, తుమ్మలపల్లి, పెద్దగోపతి, కొండవనమాల, గుబ్బగుర్తి గద్దలగూడెం గ్రామాల నుండి సర్పంచి అభ్యర్థులుగా నామినేషన్లను ఆయా పార్టీ నాయకులతో కూడి రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు. అమ్మ పాలెం గ్రామం నుండి మూడు పార్టీలకు సంబంధించిన పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థులు గా 3 గురు, తుమ్మలపల్లి గ్రామం నుండి 3గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.గద్దలగూడెం నుండి ఇద్దరు అభ్యర్థులు సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే నారాయణరావు, సొసైటీ వైస్ చైర్మన్ నెల్లూరు రమేష్ ఆధ్వర్యంలో కొణిజర్ల గ్రామానికి చెందిన గూదే పుష్పావతి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. సిపిఐ పార్టీ జిల్లా నాయకులు రైతు సంఘం జిల్లా అ ధ్యక్షులు దొండపాటి రమేష్ ఆధ్వర్యంలో చిన్న గోపతి గ్రామానికి చెందిన తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు నామినేషన్ను దాఖలు చేశారు.

# తొలిరోజు 8 నామినేషన్లు దాఖలు

**బోనకల్, నవంబర్ 27 సూర్య (మేజర్ న్యూస్):**



మండలంలోని 22 గ్రామ పంచాయతీలకు గానూ గురు వారం 8 నామినేషన్లు దాఖల య్యాయి. ముష్టికుంట్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పిల్లలమర్రి నాగేశ్వరరావు, రావినూతలలో బీఆర్ఎస్ అభ్యర్థిగా ముడావత్ సైదా, తూటికుంట్లలో కాంగ్రెస్ అభ్యర్థిగా తుళ్లూరి లక్ష్మీనర్సయ్య, బ్రాహ్మణపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థిగా ఈది కనకతార, ఆళ్లపాడులో బీఆర్ఎస్ అభ్యర్థిగా తెల్లబోయిన నాగేశ్వరరావు, నారాయణపురంలో కాంగ్రెస్ అభ్యర్థి కొంగల శ్రీనివాసరావు. మోటమర్రిలో మర్రి సురేష్, చిన్నబీరవల్లిలో చంద్ర సరిత సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. మండల వ్యాప్తంగా వార్డులకు సంబందించి 5 నామినేషన్లు దాఖలు చేశారు.

# మొదలైన స్థానిక సమరం

**సూర్య ప్రతినిధి ఖమ్మం**

జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల సంగ్రామానికి తెరలేచింది ఎన్ని కల నోటిఫికేషన్ విడుదల కావడంతో మొదటి దశలో ఎన్నికలు జరిగే పంచాయితీల్లో నామినేషన్ల దాఖలు కార్యక్రమం బుధవారం ప్రారం భమైంది మొదటిరోజు సర్పంచి స్థానాలకు కొణిజర్ల మండలంలో 13 రఘునాథపాలెం 17 వైరా 22 బోనకల్లు 8 చింతకాని 17 మంది మొ త్తం 100 నామినేషన్లు దాఖలు అయ్యాయి వార్డులకు 49 వచ్చాయి.

బాల్య వివాహాలను
# నివారిద్దాం..

- 100 రోజుల ఉద్యమంలో భాగంగా..
- మణుగూరులో కొవ్వొత్తుల ర్యాలీ 12లో




నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం 28 నవంబర్ 2025

శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధికి
# బాల విద్యా విజ్ఞానిక సైన్స్ ఫైర్ లే తొలిమెట్టు

- జిల్లా జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)**
శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధికి బాల విద్యా విజ్ఞానిక సైన్స్ ఫైర్ లే తొలిమెట్టు అని భద్రాద్రి జిల్లా మెజిస్ట్రేట్, కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం సెయింట్ మేరీస్ స్కూల్ లోజిల్లా విద్యాశాఖాధికారి బి నాగలక్ష్మి, జిల్లా సైన్స్ అధికారి బి సంపత్ కుమార్ సారథ్యం లో జరిగిన 53 వ జిల్లా విద్యా వైజ్ఞానిక మూడురోజుల సైన్స్ ఫెయిర్ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి, అవగాహన పెంపొందించడానికి సైన్స్ ఫెయిర్స్ దోహదం చేస్తాయని అన్నారు.ఈ సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థులకు లభించిన వివిధ అంశాలపై అవగాహన ను భవిషత్ లో ఉపయోగించుకోవాలని సూచించారు.గెలుపు ఓటములను సమానం గా చూడాలని తాను స్కూల్ లో సైన్స్ ఫెయిర్ లో పాల్గొని ప్రయోగం ప్రదర్శనం చేసానని, కానీ తనకు ప్రైజ్ రాలేదని, అయినా బాధ పడలేదన్నారు. ఆటలాడుతూనే తాను చదివానని, తన చిన్ననాటి జ్ఞాపకాలను మననం చేసుకున్నారు. శాస్త్ర







వేత్తల కృషి పట్టుదల వలన ఎన్నో విధాలుగు సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి లో కి వచ్చిందని వారి ఫలితంలు ఈ రోజు మనం అనుభవిస్తున్నం అని అన్నారు. ప్రతీ విద్యార్థి ఎన్ని సార్లు తన జీవితం లో ఓడిపోయినా, గెలిచేదాకా ప్రయత్నించాలని,

మిగతా 8లో





నామినేషన్ ప్రక్రియ
# పారదర్శకంగా సాగాలి

ఎన్నికల సాధారణ పరిశీలకుడు సర్వేశ్వర్ రెడ్డి

**బూర్గంపాడు,సూర్య (మేజర్ న్యూస్)**
గ్రామపంచాయతీ ఎన్నికలు–2025 ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఎన్నికల సాధారణ పరిశీలకుడు, గిరిజన సంక్షేమ శాఖ అదనపు డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి గురువారం బూర్గంపహడ్, భద్రాచలం మండల పరిధిలోని నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. మొరంపల్లి బంజర్, లక్ష్మీపురం, పినపాక పట్టి నగర్, బూర్గంపాడు, భద్రాచలం గ్రామపంచాయతీల నామినేషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సదుపాయాలు, హెల్ప్‌డెస్క్‌ల పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలు, భద్రతా ఏర్పాట్లను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.ఎన్నికల సాధారణ పరిశీలకుడు సర్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా సాగాలని అధికారులను, సిబ్బందిని మిగతా 8లో

పంచాయతీ ఎన్నికలు
# ప్రశాంతగా నిర్వహించాలి

- ప్రతి ఒక్కరూ భాధ్యతగా విధులు నిర్వర్తించాలి
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెంబ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)**
జిల్లాలో గ్రామపంచాయతీఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ తరపున కట్టుదిట్టమైన చర్యలను చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ 22 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 6 స్టాటిక్ సర్వేలయన్స్ బృందాలు, 6 అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులను, 4 అంతర్ జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎఫ్ఎస్‌టి (ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్),ఎస్ఎస్‌టి (స్టాటిక్ సర్వైలెన్స్ మిగతా 8లో




సర్పంచ్,వార్డు మెంబర్లు నిబంధనలకు
# అనుగుణంగానే ఖర్చు పెట్టాలి

నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన వ్యయ పరిశీలకురాలు లావణ్య



**అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)**
మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలు పాటిస్తూ కొనసాగుతున్నాయో లేదో తెలుసుకునేందుకు గురువారం ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య అశ్వాపురం మండలంలోని నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. రాంచంద్రపురం, మొండికుంట,నెల్లిపాక, మల్లిమడుగు, అశ్వా పురం, తురవారిగూడెం గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించి అక్కడి ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. మిగతా 9లో

సూర్య www.suryaa.com

### నామినేషన్ ప్రక్రియ

# పారదర్శకంగా సాగాలి

(మొదటిపేజీ తరువాయి)

సూచించారు. అభ్యర్థులకు అవసరమైన సమాచారం సకాలంలో అందేలా హెల్ప్‌డెస్క్‌లను సమర్థవంతంగా నిర్వహించాలని, అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అభ్యర్థులకు సహాయం అందించాలన్నారు. అలాగే, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగాలని కట్టుదిట్టమైన సూచనలు చేశారు.నామినేషన్ కేంద్రాల్లో ఏర్పాట్ల పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు, భద్రాచలం ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఇంగ్లీష్ భాష పరిజ్ఞానంపై ఉపన్యాస,రాత పోటీ నిర్వహణ

**జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్)**

జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్(ఈఎల్ టిఏ) వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇంగ్లీష్ భాషపై ఉపన్యాస,రాత పరీక్ష నిర్వహించారు.ఈ పరీక్షల్లో మండల పరిధిలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.ఈ పోటీ పరీక్షకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి లక్ష్మీనరసయ్య పర్యవేక్షణలో నిర్వహించారు.ఇంగ్లీష్ భాష పరిజ్ఞానాన్ని అభివృద్ధి పరచాలనే ఉద్దేశం ఇంగ్లీష్ లిఖిత,ఉపన్యాస పోటీలను నిర్వహించడం జరిగిందని ఇంగ్లీష్ బోధించే ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఈ పోటీల్లో రాత పరీక్ష సీనియర్ విభాగంలో కాకర్ల ఉన్నత పాఠశాల విద్యార్థిని రోహిత ప్రథమ స్థానం,జూనియర్ రాత విభాగంలో జూలూరుపాడు ఉన్నత పాఠశాల విద్యార్థి నండ్రు విశ్వ సన్నిద్,ఇంగ్లీష్ ఉపన్యాసం సీనియర్ విభాగంలో పాపకొల్లు ఉన్నత పాఠశాల విద్యార్థిని బి ప్రసన్న ప్రథమ స్థానం,జూనియర్ విభాగంలో కాకర్ల ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎం బిందుశ్రీ మొదటి బహుమతి సాధించారు.మండల స్థాయిలో సీనియర్,జూనియర్ విభాగాలలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు జిల్లా స్థాయికి అర్హత సాధిస్తారని మండల ఇంగ్లీష్ భాష టీచర్స్ అసోసియేషన్ కన్వీనర్ కాల్వ రవికుమార్,ఇంగ్లీష్ కో కన్వీనర్ నండ్రు గురుమూర్తి తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల నుండి ఇంగ్లీష్ సబ్జెక్ట్ ని బోధిస్తున్నటువంటి ఉపాధ్యాయులు ఎస్కె కాజా మియా,టి సాల్మన్ రాజ్, సీతారామరాజు, బి సునీత, డి శంకర్, భవాని, స్థానిక పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు, నిమ్మగడ్డ ఉమా,పి ఉమామహేశ్వరి,వి శకుంతల, బోడ కృష్ణ,పి రామనాథం, జి వెంకటేశ్వర్లు, సర్దార్ పటేల్, అరుణ కుమారి పాల్గొన్నారు.

## మండలంలో ప్రశాంతంగా నామినేషన్లు..

**కరక గూడెం,సూర్య (మేజర్ న్యూస్)**

మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గురువారం ప్రారంభమై ప్రశాంతంగా కొనసాగింది. సర్పంచ్ నామినేషన్లు మొత్తం 10 దాఖలు అయ్యాయి .అందులో తాటి గూడెం 1, కొత్తగూడెం 1, చిరు మల్ల 4, కరక గూడెం 1, సమత్ బట్టుపల్లి 2, కాగా వార్డు నెంబర్లుగా సమతపట్టుపల్లి 1, వట్టం వారి గుంపు 1 చొప్పున నామినేషన్లు స్వీకరించినట్లు ఎంపీడీవో కుమార్ తెలిపారు. స్థానిక అభ్యర్థులు ఉదయం నుంచి కార్యాలయాన్ని సందర్శించి అవసరమైన పత్రాలతో నామినేషన్ దాఖలు చేశారు. అధికారులు నామినేషన్ల పరిశీలనను పకడ్బందీగా నిర్వహించడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటిస్తూ నామినేషన్ స్వీకరణ చేపట్టినట్లు ఎంపీడీవో కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుమార్ ఎంపీ ఓ మారుతి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలు ప్రశాంతగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బందికి కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు.డ్యూటీ పాస్‌పోర్ట్ అందుకున్న వెంటనే, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి సిబ్బంది సంబంధిత ఇన్‌చార్జ్ అధికారిని సంప్రదించి, వారి మొబైల్ నంబర్‌ను తీసుకొని వారితో సమన్వయం పాటించాలని సూచించారు. తప్పనిసరిగా మండల ప్రధాన కార్యాలయం లోనే ఉండాలని, రిలీవర్ వచ్చే వరకు డ్యూటీ స్థలాన్ని విడిచి వెళ్లకూడదని తెలిపారు. తనిఖీ సమయంలో ఆపబడిన ప్రతి వాహనాన్ని సమయం, వాహనం నంబర్,ప్రయాణ ఉద్దేశం ,తీసుకున్న చర్యతో సహా రిజిస్టర్‌లో సరిగ్గా నమోదు చేయాలన్నారు. ఏదైనా నగదు, మద్యం, బహుమతులు, బంగారం లేదా అనుమానాస్పద వస్తువులు దొరికితే వాటికి కాపలాగా ఉండి ఇన్‌చార్జ్ బృందానికి సహాయం చేస్తూ వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్‌కు ఎస్కార్ట్ చేసి, ఎటువంటి ఆలస్యం లేకుండా ఎస్‌హెచ్ఓ /సిఐ/డిఎస్‌పికి తెలియజేయాలని తెలిపారు.తనిఖీ మరియు స్వాధీనం చేసే సమయంలో మొబైల్ వీడియో రికార్డింగ్ ఉండేలా చూసుకోవాలన్నారు. తద్వారా పారదర్శకతను నిర్ధారించి, ఆరోపణలను నివారించవచ్చని తెలియజేశారు. ఎలాంటి రాజకీయ పార్టీ కార్యకర్తలు ఓటర్లను ప్రభావితం చేయకుండా చూసుకోవాలన్నారు. అలా కనిపిస్తే ఇన్‌చార్జ్ సూచనల మేరకు ఎన్నికల నిబంధనల ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల తనిఖీ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అన్ని విభాగాల అధికారులతో సమన్వయం పాటిస్తూ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ అధికారులు,సిబ్బంది భాధ్యతగా విధులు నిర్వర్తించాలని కోరారు.

# రేపు కొత్తగూడెం బిఆర్ఎస్ దీక్ష దివస్‌ను విజయవంతం చేయండి

**మండల అధ్యక్షులు దొడ్డా రమేష్**

**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)**

ఈనెల 29న కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ గురువారం ఒక ప్రకటన లోపిలుపునిచ్చారు. తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో అన్న నినాదంతో తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉద్యమ నాయకుడు కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 2009 నవంబర్ 29న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించి,11 రోజుల సుదీర్ఘ దీక్షతో తెలంగాణను ఏకం చేసిన కేసీఆర్ డిసెంబరు 9న తెలంగాణ రాష్ట్రం ఇస్తున్నట్లుగా ప్రకటన వెలువడిన తరువాత తన 11 రోజుల దీక్షను విరమించారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రధాన గట్ట మైన అది క్షను గుర్తు చేస్తూ అరోజుని "దీక్ష ది వస్"గా జిల్లా పార్టీ కార్యాలయంలో పెద్ద ఎ త్తున కార్యక్రమం చేయాలనీ భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు ఈనెల 29న "దీక్ష దివస్"ను జిల్లా పార్టీ కార్యాలయం కొత్తగూడెంలో జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అధ్యక్షతన శనివారం ఉదయం 10 గంటలకు కార్యక్రమం ఏర్పాటు చేయనైనది.ఈ సమావేశానికి మండలంలోని పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరు కావాలని నియోజకవర్గ ఇం చార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు పిలుని చ్చారు, కావున పార్టీ శ్రేణులందరూ దీక్ష దివస్ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా రమేష్ కోరారు.



## శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధికి బాల విద్యా విజ్ఞానిక సైన్స్ ఫైర్ లే తొలిమెట్టు

(మొదటిపేజీ తరువాయి)

విమర్శించడం మానేసి ఉద్యమించాలని వాటి ఫలితాలు భావితరానికి మీరు అందచేయాలనీ విద్యార్థులకు సూచించారు. మాజీ రాష్ట్రపతి శాస్త్రవేత్త అబ్దుల్ కలాం జీవితాన్ని చదువుకోవాలని సూచించారు. జిల్లా విద్యా శాఖాధికారి బి నాగలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు మరియు విజ్ఞానాభివృద్ధి కోసం ఉపాధ్యాయులు చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు.ఈ ప్రయోగాలన్నీ పాఠశాలస్థాయి లో అందుబాటులోకి వచ్చేవిధం గా కృషి చేయాలని కోరారు. విద్యార్థుల అభివృద్ధి దేశాభి వృద్ధి ఆ దిశగా అందరూ కృషి చేయాలని సూచించారు. జిల్లా సైన్స్ అధికారి బి సంపత్ కుమార్ కృషి ని ప్రశంసించారు.జిల్లా సైన్స్ అధికారి బి సంపత్ కుమార్ మాట్లాడుతూ మొత్తం ఏడు విభాగాలలో 649 ఇన్స్పైర్ విభాగంలో 84 మొత్తం 733 ప్రయోగాలు ప్రదర్శించటం జరిగిందని తెలిపారు.ఈ సైన్స్ ఫెయిర్ నిర్విఘ్నం గా జరగటానికి జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ముందుకు నడిపించారని వారికి జిల్లా విద్యా శాఖ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. వివిధ మండల విద్యా శాఖాధికారులు , ప్రధానోపాధ్యాయులు , సంఘాల నాయకులు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రయోగాలతో పాటు వివిధ అంశాలలో కూడా విద్యార్థులు ఉత్సాహం గా పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ ఇతర అధికారులు , సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్న వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్న విద్యార్థులకు మొదటి,రెండవ, మూడవ స్థానం పొందిన విద్యార్థులకు మెమెంటో తో పాటు మెరిట్ సర్టిఫికెట్ మరియు పాల్గొన్న ప్రతి విద్యార్థికి మరియు గైడ్ టీచర్ కు మెరిట్ సర్టిఫికెట్ ఇవ్వటం జరిగింది.సైన్స్ ఫెయిర్ కమిటీల బాధ్యులకు సర్టిఫికెట్ లు కలెక్టర్ అందచేశారు.సైన్స్ ఫెయిర్ నిర్వహణకు సహకరించిన సెయింట్ మేరీస్ పాఠశాల హెచ్ ఎం సిస్టర్ రూబీ, యాజమాన్యంను కలెక్టర్, డిఈఓ లు అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నీరజ,సెయింట్ మేరీస్ హెచ్ ఎం సిస్టర్ రూబీ, జిల్లా మానిటరింగ్ అధికారులు నాగరాజా శేఖర్,సైదులు ,సతీష్ మండలం విద్యాశాఖాధికారులు మధురవాణి,బాలాజీ జూంకిలాల్,సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు సంజీవ రావు,రాములు, ద్రౌపతి సత్యనారాయణ రెడ్డి ,మాధవరావు ,మీడియా ఇంచార్జెస్ షేక్ దస్తగిరి, జహంగీర్ షరీఫ్, రాజయ్య, కళ్యాణి,కమిటీల బాధ్యులు ,జడ్జీలు గా ఉన్న లెక్చరర్ లు, ఉపాధ్యాయులు పాలొన్నారు.



## డిసెంబర్ 11న నగర సంకీర్తన, మహాపడి పూజాకార్యక్రమం పోస్టరు ఆవిష్కరణ

**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)**

కొత్తగూడెం ముర్రేడు వాగు ఒడ్డున వేంచేసి కొలువు అయినా అయ్యప్ప స్వామి సన్నిదానంలో డిసెంబర్ నెల 11వ తేదీన నగర సంకీర్తన,దీక్షా పరులు, అగ్నిపునీతం మహాపడి పూజాకార్యక్రమం జరుపతలపెట్టిన దరిమిలా సదరు కార్యక్రమానికి సంబందించిన పోస్టరును గురువారం ఆవిష్కరించారు. ఆవిష్కరణ కార్యక్రమంలో ఆలయ సెక్రెటరీ పి. నిరంజన్ రావు ఆలయ ప్రధాన గురుస్వామి సుంకర నరసింహా రావు, దుర్గారాశి సమ్మయ్య, ముద్దంగుల శేఖర్, ముద్దంగుల భాస్కర్, గుడిమెట్ల నాగేశ్వరరావు, జయప్రకాష్, దూపకుంట్ల శ్రీనివాసరావు, విద్యా సాగర్, ఏ.కోటేశ్వరరావు శివలింగం, ఓదెలు, ఇతర గురు స్వాములు భక్త బృందం, ఇతర గురు స్వాములు భక్త బృందం పాల్గొన్నారు.



# పాండురంగాపురంలో పామాయిల్ రైతులకు అవగాహన సదస్సు

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**
ఏరీస్ ఆగ్రో లిమిటెడ్ ముంబై వారు 56 సంవత్సరాలు పూర్తి చేసుకొని 57 వ సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా పాల్వంచ పరిసర ప్రాంతాల్లోని పామాయిల్ రైతులకు అవగాహన సదస్సు ను పాండురంగాపురంలో ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మొక్కలకి ఏ పోషకాలు అవసరం పోషకాల ఆవశ్యకతను తెలియజేయడం జరిగింది.పామాయిల్ పంటలో రకాలు అంతర పంటల గురించి వివరించారు. సరైన సమయంలో సరైన మోతాదులో మొక్కకు కావాల్సిన పోషకాలు ఇచ్చి అధిక దిగుబడి పొందాలని ఆశించారు. ఈ సదస్సులో పాల్గొనిన రైతులకు చిరు సత్కారంతోపాటు బహుమతులు కూడా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులైన సి.ఈ.ఓ నల్లపూనేని



బాబురావు, కృష్ణమూర్తి, నవీన్ రెడ్డి, నరసింహారావు, వెంకట్, వెంకన్న, అభిలాష్, జయాకర్, రంగయ్య, పాల్వంచ ఫెర్టిలైజర్ వ్యాపారి అయినా ప్రసాద రావు, ఇతరులు రైతు సహోదరులు పాల్గొన్నారు.



# గుండెపోటుతో మరణించిన ఈసల శ్రీకాంత్

**-భౌతికకాయాన్ని సందర్శించిన బిఆర్ఎస్ నేత లకావత్ గిరిబాబు**

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**
మండలంలోని శంభునిగూడెం గ్రామానికి చెందిన ఈసల శ్రీకాంత్ గురువారం గుండెపోటుతో మరణించాడు. శ్రీకాంత్ మరణించిన సమాచారాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు శంబునిగూడెం వెళ్లారు.శ్రీకాంత్ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీకాంత్ కుటుంబ సభ్యులను గిరిబాబు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యదలపల్లి వీరభద్రం, మాజీ ఎంపీటీసీ ఈసల వెంకటేశ్వర్లు, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్షురాలు దేవిప్రసన్నకు శుభాకాంక్షలు తెలియజేసిన గద్దల రమేష్

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**
భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షురాలిగా తోట దేవి ప్రసన్న నియమితులైన సందర్భంగా గురువారం కొత్తగూడెం విద్యానగర్ కాలనీ లోని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనన్న క్యాంపు కార్యాలయం టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్ మర్యాదపూర్వకంగా కలుసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గద్దల రమేష్



మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పది సంవత్సరాలు అధికారం లేకపోయినా పార్టీ కోసం అహర్నిశక్తులుగా పనిచేసిన తోట దేవి ప్రసన్నకు డిసిసి దక్కిన గౌరవమన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రెసిడెంట్, చీకటి కార్తీక్, సుజాతనగర్ మండల అధ్యక్షులు, చింతలపూడి శేఖర్, గులం మతిన్, రామ్మూర్తి, అశోక్, సదా, శ్రీకాంత్, పాల్గొన్నారు.



# గోపీ కృష్ణ యాదవ్ వివాహ వేడుకలో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)**
మాజీ సీనియర్ పాత్రికేయులు గోళ్ళ వెంకటేశ్వరరావు తనయుడు రిపోర్టర్ గోపి కృష్ణ యాదవ్ (దిశా)వివాహ వేడుక గురువారం మండల కేంద్రంలోని కొత్తపేట కాలనీలో గోపి నివాసం వద్ద రంగ రంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కొత్త జంటకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు పైడి వెంకటేశ్వరరావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కొయ్యల అచ్యుతరావు, సీనియర్ పాత్రికేయులు అడపా లచ్చయ్య దొర, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి సత్యనారాయణ, దొడ్డాకుల రాజేశ్వరరావు, సీనియర్ పాత్రికేయులు సీకే నాగార్జున పాల్గొన్నారు.

# మండలంలో ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేస్తాం

- అనుమతి లేకుండా ర్యాలీలు, సభలు నిర్వహించరాదు
- ప్రతి పౌరుడు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి.
- నిషేధిత వస్తువుల రవాణా పై నిఘా
- సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు
- ఇల్లందు డి.యస్.పి యన్. చంద్రభాను

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)**
సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చిన సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలో ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేస్తామని ఇల్లందు డిఎస్పీ ఎన్ చంద్రబాను తెలిపారు. గురువారం మండలంలో పర్యటించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు, నియమ,నిబంధనల మేరకు ఎన్నికల ప్రవర్తన నియమావళిని (ఎన్నికల కోడ్) పటిష్టంగా అమలు చేస్తామని అన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున మండల ప్రజలు, పౌరులు, రాజకీయ పార్టీలు అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకం కలిగించవద్దని కోరారు. అనుమానాస్పద కార్యకలాపాలపై పోలీసు నిఘా ఉంటుంది అని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఒక పండుగలాగా జరగాలని అందరూ చట్టాన్ని గౌరవిస్తూ శాంతియుతగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాల న్నారు. నియ మా, నిబ ంధ న లు ప్రకారం ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి నిఘా పెడతామని, ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని సూచించారు.ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, నిషేదిత వస్తువులు అక్రమ మద్యం, నాటు సారా, డబ్బు, ధృవపత్రాలు లేని విలువైన ఆభరణాలు, వస్తువులు అక్రమ రవాణా జరగకుండా ఉమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్న గ్రామాల్లో ప్రత్యేకమైన భద్రతా చర్యలు చేపడతామని,గత ఎన్నికలలో కేసుల్లో ఉన్న నెరస్థులను ముందస్తుగా బైండోవర్ చేయడం, సమస్యలు సృష్టించే ట్రబుల్ మాంగర్స్ లను ముందస్తు బైండోవర్ చేస్తామని,సోషల్ మీడియా పై ప్రత్యేక నిఘా ఉంచామని, తప్పుడు సమాచారం, రెచ్చగొట్టే విధంగా, అవమానపరిచే విధంగా రూమర్స్ సృష్టించడం లాంటివి సామాజిక మాధ్యమాల్లో




ప్రచారం చేస్తే సంభందిత వ్యక్తులు, వాట్సప్ అడ్మిన్ లపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు కొన్ని సూచనలను చేశారు. ప్రజల శాంతి భద్రతకు భంగం కలిగించే ఎలాంటి చర్యలు తీసుకోరాదని, ఎన్నికల ప్రచారంలో అశ్లీల, అసత్య, విద్వేష పూరిత వ్యాఖ్యలు చేయరాదని,నగదు, మద్యం, బహుమతులు పంపిణీ చేయడం చట్టవిరుద్ధం అని అన్నారు. అనుమతి లేకుండా ర్యాలీలు, సభలు నిర్వహించరాదని,సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఎన్నికల సమయంలో ఎన్నికల కేసులు నమోదైతే భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల సి ఐ యల్ రవీందర్, యస్ ఐ సైదా రవూఫ్ పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మడత

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**
మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు నివాసి బొల్లం శ్రీనివాస్ కుమార్తె వివాహ రిసెప్షన్ గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మడత వెంకట్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మడత వెంట ఏక్తాహౌస్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్,వార్డు మెంబర్లు నిబంధనలకు అనుగుణంగానే ఖర్చు పెట్టాలి

(మొదటిపేజీ తరువాయి)
ఈ సందర్భంగా వ్యయ పరిశీలకురాలు అభ్యర్థులు సమర్పిస్తున్న నామినేషన్ పత్రాలు, జతపరచిన అఫిడవిట్లు, ఖర్చుల వివరాలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు పరిస్థితులను పరిశీలించారు.వ్యయ పరిశీలకులు లావణ్య మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఖర్చుల వివరాలు ఎప్పటికప్పుడు తీసుకోవాలన్నారు.అభ్యర్థులు వ్యయం వివరాలు సమర్పించినట్లు అయితే గెలుపు రద్దు అవుతుందనే విషయాన్ని కూడా అభ్యర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని ఆమె తెలిపారు. గ్రామపంచాయతీలో పోటీ చేసే అభ్యర్థలకు వ్యయాలకు సంబంధించి ప్రత్యేక బ్యాంకు ఖాత ఉండాలని ఆమె సూచించారు. సర్పంచ్, వార్డు మెంబర్లు నిబంధనలకు అనుగుణంగానే ఖర్చు పెట్టాలనే విషయము అభ్యర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్సి వెంటనే ప్రకటించాలి






**లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్)**
మండలపరిధిలో టీఎస్ యుటిఎఫ్ మహాసభలను గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఐదు డిఏలు, పిఆర్సిని వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. టెట్ నుండి 2010 కి ముందు నియమితులైన ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. తర్వాత టీఎస్ యుటిఎఫ్ లక్ష్మీదేవి పల్లి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా లక్ష్మా, ప్రధాన కార్యదర్శిగా జి నాగేశ్వరావు, ఉపాధ్యక్షులుగా అనసూయ, సురేష్, కార్యదర్శులుగా కృష్ణ, పూర్ణచందర్రావు మాధవి లక్ష్మి ఆడిటర్ గా బాలు ని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారిగా హాథిరాం వ్యవహరించారు. ఈ మహాసభలకు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్ కృష్ణ, టీఎస్ యుటిఎఫ్ వైస్ ప్రెసిడెంట్ ఎం రాజయ్య, జిల్లా కార్యదర్శులు పద్మారాణి ,తావూరియా జిల్లా ఎఫ్ డబ్ల్యు ఎఫ్ కన్వీనర్ దాసు, సుజాతనగర్ మండల కమిటీ సభ్యులు రామదాసు ,రాజారావు, శంకర్, వరలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.





# తల్లిపై పుత్రవాత్సల్యాన్నిచాటుకున్న మాజీ కౌన్సిలర్ రవినాయక్

**-తల్లి జ్ఞాపకార్థం ప్రభుత్వ ఆస్పత్రిలో బెడ్డు, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు టిఫిన్ బాక్సులు అందజేత**

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**
ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని స్టేషన్ బస్తి ప్రాంతానికి చెందిన పట్టణ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బానోతు రవినాయక్ మాతృమూర్తి బానోత్ సోని(100) ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది. ఈ నేపథ్యంలో తల్లి సోనీ జ్ఞాపకార్థంగా వారి చిన్నకుమారుడైన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బానోత్ రవినాయక్, అన్నదమ్ములు, కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీల కోసం ఒక బెడ్ ని గురువారం నాడు ఆస్పత్రికి బహుకరణ చేయడం జరిగింది. అంతేకాకుండా స్టేషన్ బస్తీలోని ప్రభుత్వ ఉర్దూ పాఠశాల, స్టేషన్ బస్తీ సెంటర్లోని మజీద్ ముందుగల మరో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు టిఫిన్ బాక్సులను తల్లి సోనీ జ్ఞాపకార్ధంగా పంపిణీ చేశారు.అనారోగ్యంతో మృతిచెందిన బానోత్ సోనీ కుమారులు చేస్తున్న ఈమంచి కార్యక్రమాలను పాఠశాల ఉపాధ్యాయులు, పలువురు రాజకీయ నాయకులు, స్టేషన్ బస్తువాసులు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బానోత్ లస్కర్, బానోత్ లక్ష్మణ్, బానోత్ రాములు, బానోత్ రాంసింగ్, బానోత్ శంకర్, ఇందిరా, బానోత్ మహేందర్, బానోత్ సుమన్, ప్రకాష్, హరీష్ కుమార్, బాలాజీ, యూపీఎస్, ఉర్దూ స్కూల్ హెచ్చెం రమేష్, ఇసాక్, అంగన్వాడీ మేడం ఉమాదేవి, బస్తివాసులు పగడాల చందు, కొండపల్లి కోటేశ్వరరావు, నారాయణ, కాజా, హరిగోపాల్ శర్మ, ఆశీఫ్, జాఫర్, వీరన్న, శ్రవణ్, ఇల్లందు ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ రామ్ నివాస్ నాయక్, ఆస్పత్రి సిబ్బంది, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దళితరత్న మేకల శ్యామ్ మాదిగ పాల్గొన్నారు.





## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన

# జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)**
మండల పరిధిలోని గుంపెన పంచాయతీ కట్టుగూడెం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి బాబురావు సందర్శించారు. ధాన్యాన్ని పరిశీలించి తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని త్వరగా ఎగుమతులు చేయాలని అధికారులకు సూచించారు. వాతావరణ మార్పులు సంభవిస్తున్న దృశ్య రైతులు ధాన్యాన్ని జాగ్రత్తగా ఆరబోసుకోవాలని, రైతులందరూ ప్రభుత్వం సూచించిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. షాపులో స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్స్, స్టాక్ బోర్డులను పరిశీలించారు. షాపులో డిబిటి ద్వారా ఆధార్ కార్డు తో అమ్మకాలు చేయాలని షాప్ యజమానులను ఆదేశించారు. ఆయన వెంట టెక్నికల్ వ్యవసాయ అధికారి సాయి నారాయణ, మండల వ్యవసాయ అధికారి అనూష, ఏఈఓ సరిత, ప్రశాంత్, ఐకెపి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# నేటి నుంచి అయ్యప్ప మండల పూజ మహోత్సవం

**- శ్రీ స్వామి అయ్యప్ప దేవస్థానం ట్రస్ట్ సభ్యులు**

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)**
మండల పరిధిలోని అయ్యప్ప నగర్ లో గల శ్రీ స్వామి అయ్యప్ప దేవస్థానంలో ఈనెల 27 నుండి 28 వరకు రెండు రోజులపాటు మండల పూజ మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్ట్ సభ్యులు బి.శ్రీను (గురుస్వామి) గురువారం తెలియజేశారు. ఇందులో భాగంగా కేరళ తంత్రులచే గణపతి పూజ, విశేషమైన పూజాదికాలు బొల్లోరు గూడెం లోని శ్రీ రామాలయం నుండి శ్రీ స్వామి వారి నగర సంకీర్తన కన్నె జ్యోతులతో దీపసేవ, కేరళ వాయిద్యాలు, కోలాటాల నడుమ నిర్వహించబడును. పాల్వంచ పురవీధుల్లో వేలాదిమంది స్వాముల నృత్యాలతో స్వామివారి ఊరేగింపు దేవాలయం చేరుకొని అనంతరం దీక్ష పొందిన స్వాములచే హోమగుండంలో నిప్పులపై నడక అనంతరం భజన కార్యక్రమాలు నిర్వహించబడును. ఇట్టి కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా ఆలయ ట్రస్ట్ వారు కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కనగల రాంబాబు, కమలాకర్, కమిటీ సభ్యులు బేతంశెట్టి వెంకట్, భోగిని శ్రీను, ఎస్. మహేందర్ చౌదరి, మణికంఠ, ముదిగొండ వెంకన్న, నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.




# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎస్సే రైటింగ్, డిబేట్ పోటీలు

**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)**
లయన్స్ క్లబ్ ఆఫ్ దమ్మపేట, ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దమ్మపేట మండలంలోని అన్ని హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ఇంగ్లీష్ లో ఎస్సే రైటింగ్, డిబేట్ కాంపిటీషన్ ను సంయుక్తంగా దమ్మపేటలో జెడ్.పి.హెచ్.ఎస్ లో గురువారం నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ దమ్మపేట వారు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ దమ్మపేట సెక్రటరీ రాసూరి వేణుగోపాల్, డిస్టిక్ చైర్పర్సన్ దార యుగంధర్, జెడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎం , ఇంగ్లీష్ టీచర్స్ పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలలో

# త్రివేణి విద్యార్థుల ప్రభంజనం



**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్ )**
స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి చిరాగ్ త్రిపాఠి గీతాజయంతి సందర్భంగా విశ్వహిందు పరిషత్, జిల్లాస్థాయిలో నిర్వహించిన శ్రీమద్భగవద్గీత కంఠస్థ పోటీలలో ప్రథమ బహుమతి పొంది రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. స్వర్ణపతకం కైవసం చేసుకున్న విద్యార్థిని త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సి. ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి.సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా, ప్రముఖ యోగ గురువు గుమలాపురం సత్యనారాయణ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు

- కాంగ్రెస్ కార్యకర్తలు పంచాయతీ ఎన్నికల సమరానికి సిద్ధం కావాలి
- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**
కాంగ్రెస్ ప్రభుత్వం హయాం లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు అన్నారు. పాల్వంచ మండల, పట్టణ ముఖ్య నాయకుల సమావేశం గురువారం నిర్వహించారు. స్థానిక అయ్యప్ప నగర్ లోని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖల మంత్రి పొం గులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం రూ 2 లక్షల రుణ మాఫీ, ఎకరానికి రూ 12 వేల రైతు బరోసా, రైతు బీమా,ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు,సన్న ధాన్యం పై క్వింటాకు రూ 500 లు బోనస్ వంటి కార్యక్రమాలు చేపట్టిందన్నారు.మహిళల కోసం ఉచిత రవాణా సౌకర్యం పొదుపు గ్రూపులకు వడ్డీ లేని రుణాలు,ఇందిరమ్మ చీరల పంపిణీ, సబ్సిడీ పై గ్యాస్ పంపిణీ 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్,రేషన్ కార్డుల పంపిణీ, రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలు చేపట్టిందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి గ్రామం లో ఇంటిం టికి తిరిగి ప్రభుత్వ పథకాలు వివరించాలన్నారు.త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల సమరానికై సిద్ధం కావాలన్నారు.

**-కాంగ్రెస్ లో పొదెం పూర్ణ**

పాల్వంచ మండలం పరిధిలోని రెడ్డిగూడెం(ప్రభాత్ నగర్) గ్రామానికి చెందిన పొదెం పూర్ణాచందర్ రావు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కొత్వాల,యర్రంశెట్టి ల నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బరిపటి వాసుదేవరావు, మాజీ జడ్పీటీసీ ఎర్రం శెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఆర్ టిఏ మెంబెర్ బాదర్ల జోషి,పెద్దమ్మ గుడి మాజీ చైర్మన్ మహీపతి రామలింగం,కాంగ్రెస్ నాయకులు అయిత గంగాధర్,దేవీలాల్,పైడిపల్లి మహేష్,ఉండేటి శాంతివర్ధన్,దార చిరంజీవి,లింగ్యా నాయక్,బ్రహ్మచారి,అరుణా రెడ్డి, డిష్ నాగేశ్వర రావు, ఎస్ కే చాంద్ పాషా,వై వెంకటేశ్వర రావు,ధర్మసోత్ ఉపేందర్, వాసం మంగయ్య, సామా జనార్ధనరెడ్డి, గంధం నరసింహారావు, భద్రా రెడ్డి, అజ్మీర జగదీష్ భూక్యా గిరిప్రసాద్,బానోత్ గిరి, భావ్ సింగ్, ఎస్ కే భాషా,మాలోత్ కోటి నాయక్, వాసుమల్ల సుందర్, బోశెట్టి సాంబయ్య, బండి ఉదయ్, కొత్తపల్లి రవి, కటుకూరి శేఖర్, బండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఈసాల శ్రీకాంత్ పార్థివదేహాన్ని సందర్శించిన మంగీలాల్ నాయక్

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**
మండల పరిధిలోని శంభుని గూడెం గ్రామంలో గురువారం ఈసాల శ్రీకాంత్ అనే యువకుడు గుండెపోటుతో మృతి చెందారు.సమాచారం అందుకున్న జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ శంభునిగూడెంలోని శ్రీకాంత్ నివాసానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీకాంత్ కుటుంబ సభ్యులను మంగీలాల్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈసాల వెంకటేశ్వర్లు, తాటి అరుణ్ కుమార్, కొరసా రమేష్, ఉసికల వెంకటేశ్వర్లు, మలకం వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ బూతు కేంద్రాలను సందర్శించిన డిఎస్పి

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
స్థానిక ఎన్నికల పోలింగ్ బూతు కేంద్రాలను ఇల్లందు డిఎస్పి చంద్రబాను సందర్శించారు. ఓటు హక్కు వినియోగించుకునే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సోమేశ్వర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు

**-జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనినా**



**కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)-**
అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో దివ్యాంగుల ఆటల పోటీలు ఈనెల 29 న కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనినా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జూనియర్ కేటగిరి 18 సంవత్సరాల లోపు, సీనియర్ కేటగిరి 18 నుంచి 54 సంవత్సరాల లోపు వారు అర్హులని తెలిపారు. కేటగిరి(బాలలు/బాలికలు, పురుషులు/మహిళలు) వారిగా అంధులకు – షార్ట్ పుట్, రన్నింగ్, చెస్. బధిరులకు – షాట్ పుట్, జావెలిన్ త్రో, రన్నింగ్, శారీరక దివ్యాంగులకు – షాట్ పుట్, జావెలిన్ త్రో, క్యారం, ఇంటలెక్చువల్ డిసెబులిటీ – షార్ట్ పుట్, రన్నింగ్ క్రీడలు నిర్వహించబడునని వివరించారు. ఈ క్రీడలలో మొదటి స్థానంలో నిలిచిన వారికి దివ్యాంగుల సంక్షేమ శాఖ హైదరాబాద్ వారు ప్రత్యేక స్పోర్ట్స్ అకాడమీలో శిక్షణ నిచ్చి, రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొనేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున జిల్లాలోని ఆసక్తి కలిగిన దివ్యాంగ క్రీడా కారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 6301981960, 8331006010 సంప్రదించాలని తెలిపారు.

# కొత్తగూడెం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇన్‌ఛార్జిగా ధారా నగేష్ నియామకం



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)**
ఆర్యవైశ్య కార్పొరేషన్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడానికి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత సూచనల మేరకు కొత్తగూడెం నియోజకవర్గ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇన్‌ఛార్జిగా ధారా నగేష్‌ను నియమించారు. ఈ నియామక ఉత్తర్వులను గురువారం జిల్లా కార్పొరేషన్ ఇన్‌ఛార్జ్ ప్రొద్దుటూరి నాగేశ్వరరావు ప్రకటించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ ప్రొద్దుటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యుల సంక్షేమం, ఆర్థిక పురోగతి దిశగా కార్పొరేషన్ అమలు చేస్తున్న పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేందుకు నగేష్ కృషి చేస్తారని విశ్వసిస్తున్నాం అని తెలిపారు. కార్పొరేషన్ లక్ష్యాలు, సేవా కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో కొత్తగా నియమితుడైన ఇన్‌ఛార్జ్ ముఖ్యపాత్ర పోషిస్తారని పేర్కొన్నారు.నూతన ఇన్‌ఛార్జ్ ధారా నగేష్ మాట్లాడుతూ సమాజ అభ్యున్నతి నా ప్రధాన ధ్యేయం. ప్రతి అర్హుడి ఇంటికీ కార్పొరేషన్ పథకాల ప్రయోజనాలు చేరేలా నిబద్ధతతో పని చేస్తాను అని తెలిపారు. ఈ పదవిని తనకు అప్పగించిన చైర్మన్ కల్వ సుజాత, జిల్లా ఇన్‌ఛార్జ్ నాగేశ్వరరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నరేంద్రుల రుషి, ధారా కిరణ్, గుణపాటి సుధాకర్, కొయ్యడ నగేష్, ఉప్పల శ్రీనివాస్, పసుమర్తి శ్రీనివాస్, నరేంద్రుల అను పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి తుమ్మల

**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)**
– మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో అడపా రాంబాబు తమ్ముడు అయినా స్వర్గీయ అడపా నాగబాబు కుమారుడు వివాహం బుధవారం జరిగింది.ఈ క్రమంలో గురువారం జరిగిన వివాహ రిసెప్షన్ కు హాజరై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరిఅ నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల వెంట దమ్మపేట సీనియర్ నాయకులు అలపాటి ప్రసాద్, పైడి వెంకటేశ్వర రావు, నాగప్రసాద్, అచ్యుతరావు , బండి భాస్కర్, అశ్వరావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు,తదితరులు ఉన్నారు.



# మొదలైన నామినేషన్లు

**మణుగూరు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**
తెలంగాణాలో పంచాయతీ ఎన్నికల హడావుడి మొదలైంది.తొలిరోజు మణుగూరులో సర్పంచ్ స్థానాలకు తొమ్మిది,ఇరవై మూడు వార్డు మెంబర్ స్థానాలకు నామినేషన్లు దాఖలయ్యాయి.అలాగే పినపాక మండలంలో పదిహేను సర్పంచ్ స్థానాలకు..పంతొమ్మిది వార్డు మెంబర్ స్థానాలకు నామినేషన్లు దాఖలయ్యాయి.







# బాల్య వివాహాలను నివారిద్దాం

- 100 రోజుల ఉద్యమంలో భాగంగా..
- మణుగూరులో కొవ్వొత్తుల ర్యాలీ

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

బాల్య వివాహాలను నివారించాలనే లక్ష్యంతో జరుగుతున్న వందరోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం ఎయిడ్ సంస్థ ప్రతినిధి నాగుల జ్యోతి ఆధ్వర్యంలో మణుగూరు పట్టణంలో మహాత్మా జ్యోతి బాపూలే బి సి వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బాల్య వివహాలను ఎవరూ ప్రోత్సహించవద్దని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ సహకరించాలని జ్యోతి కోరారు.కార్యక్రమంలో మహాత్మా జ్యోతి బాపూలే రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.సరిత, ఉపాధ్యాయులు జయశ్రీ,దీప,మమత,సుజాత,అనిత,శివలింగాపురం పి హెచ్ సి సూపరిండెంట్ డాక్టర్ రామ్ ప్రసాద్,మెప్మా ఇందిర, అంగన్ వాడీ టీచర్లు కె.కుమారి,కె.యశోద తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ సెంటర్లను సందర్శించిన సిఐ,ఎస్ఐ

**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)**

మండలపరిధిలో రాబోవు గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేయబడిన 10 సర్పంచ్,వార్డు మెంబర్ల నామినేషన్ సెంటర్లను అశ్వరావుపేట సిఐ, దమ్మపేట ఎస్ఐ గురువారం సందర్శించారు.దీనిలో భాగంగా నామినేషన్ సంబంధించిన బందోబస్తు ఏర్పాటు గురించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. మండల పరిధిలో స్థానిక సంస్థలు ఎన్నికలకు సంబంధించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నందున



అందరూ ఎన్నికల నియమావళిని పాటించవలసిందిగా కోరారు.





# ఎమ్మెల్యేని కలిసిన డిసిసి ప్రెసిడెంట్ దేవీ ప్రసన్న

- స్థానిక ఎన్నికలపై చర్చ

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

ఇటీవల నూతనంగా ఎన్నికైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవీ ప్రసన్న స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు.మణుగూరులోని ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎన్నిక నేపథ్యంలో కొద్దిసేపు ముచ్చటించారు. గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో పనిచేసే విధంగా అభిప్రాయాలను పంచుకున్నారు. జిల్లాలో పార్టీ నిలదొక్కుకునేలా కట్టుదిట్టమైన వ్యూహాలు, మహిళా నాయకత్వానికి ఇవ్వాల్సిన ప్రాధాన్యం, బూత్ స్థాయి బలగాలను మరింత చైతన్యవంతం చేసే దిశగా కార్యాచరణపై కూడా చర్చ సాగింది. జిల్లా అభివృద్ధి, ప్రజా సేవల విస్తరణ, పార్టీ కార్యకలాపాల పురోగతి కోసం పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, పినపాక మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు , మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా, 14 టైర్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ అన్ని మండలాల ముఖ్య నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## నేటి నుండి జయశంకర్ గ్రౌండ్లో కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ పోటీలు

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)**

ఈనెల 28 నుండి 30 వ తేదీ వరకు కొత్తగూడెం ఏరియాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ పోటీల ఏర్పాట్లను ఐఎన్టియుసి నాయ కులు గురువారం పర్యవేక్షిం చారు.కొత్తగూడెం ఏరియాలో గల రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ లో ఈ పోటీలు ప్రారంభం కానున్నాయని అధికారులు నాయ కులు తెలియజేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ పోటీలు కొత్తగూడెం ఏరియాలో నిర్వహించడం పట్ల క్రీడాకారులు, ఉద్యోగులు నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. కొత్తగూడెం ఏరియా ఉద్యోగులందరూ కుటుంబ సమేతంగా కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ పోటీలను తిలకించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, అధికారులు, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ భీముడు, జనరల్ కెప్టెన్ వెంకటేశ్వర్లు, ఐఎన్టియుసి నాయకులు, ఎం.కొమురయ్య, గులాం గౌస్, క్రీడాకారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగా సీతారాములు

**సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)**

**భద్రాచలంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు భుక్యా బోగాల.శ్రీనివాసరెడ్డి-కృష్ణకుమారి దంపతుల కుమార్తె, సీవి ఆనంద్ -లలిత దంపతుల కుమారుడు వాసంతి వెడ్స్ నికిల్ వివాహ వేడుకల్లో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.**

# స్థానిక పోరులో సత్తాచాటుదాం

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస రావు

**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)**

త్వరలో జరగనున్న సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటేందుకు సిద్ధం కావాలని, సిపిఐ మద్దతుదారులకు ఘనవిజయాన్ని అందించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల బాధ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో గురువారం జరిగిన లక్ష్మీదేవిపల్లి మండల గ్రామపంచాయతి బాధ్యుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. మండల పరిధిలోని గ్రామాలకు కావాల్సిన మౌలిక వసతులు, అభివృద్ధిపై ప్రత్యేక ద్రుష్టి సారించి ఇప్పటికే 80శాతం మేర పనులు పూర్తి చేశారని, మరికొన్ని పనులు నిర్మాణదశలో ఉన్నాయని, ఈ అభివృద్ధి పనులు



ప్రజల్లోకి తీసుకెళ్లడంద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధిపొందాలని సూచించారు. ప్రజలకు సేవలందించే అభ్యర్థులను ఎంపిక చేసి మద్దతు తెలపాలని, ప్రచార కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, జిల్లా సమితి సభ్యులు కె రత్నకుమారి, గుత్తుల సత్యనారాయణ, దార శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, మంద నిర్మల, నూనావత్ గోవిందు, సపావట్ రవి, బానోత్ నెహ్రు, జర్పుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.







# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వైభవంగా గరుకు స్థంభం ప్రతిష్టాపన

- వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ వి 106 ఏ గవర్నర్ అధికారిక ప్రకటన
- శీతకాలం సందర్భంగా వాసవి క్లబ్ ఇల్లందు ఆధ్వర్యంలో రగ్గుల పంపిణీ.
- ఒక నెలకు సరిపడ నిత్యావసర సరుకుల పంపిణీ
- ఒకరికి ఆర్థిక సహాయం అందజేత.

**ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

స్థానిక దో నెంబర్ బస్తిలోని శ్రీ కృష్ణ భజన మందిరం ప్రాంగణంలో గరుకు స్థంభం ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.ప్రాతఃకాలం నుండే మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని గణపతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం శ్రీ కృష్ణ స్వామికి ప్రత్యేక పూజలు, యంత్ర పూజ, పంచామృ తాలతో గరుకు స్థంభానికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత భక్తిమయ వాతావరణంలో మహిళలు సౌందర్యలహరి పారాయణం మరియు విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. స్థానిక బస్తీ లోని బీదవారికి రగ్గుల పంపిణీ మరియు ఒకరికి నెలకు సరిపడా నిత్యావసర వస్తువుల పంపిణీ మరియి ఒకరికి ఆర్థిక సహాయం అందచేశారు కార్యక్రమం ముగింపులో అన్నప్రసాద వితరణ నిర్వ హించబడింది. ఈ కార్యక్రమాలను వాసవి క్లబ్ అధ్యక్షుడు బోనగిరి రవికిరణ్, ప్రధాన కార్యదర్శి కటకం సత్యేంద్ర కుమార్, కోశాధికారి తీర్థాల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ వి–106 ఏ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు హాజరై ఆశీర్వచనాలు అందించారు.వారితో పాటు డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ గొల్ల రాధాకృష్ణ, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సభ్యులు దివాకర్ గుప్తా, ఐఇసి ఆఫీసర్ చిదిరాల లింగయ్య, ఐపిసి ఆఫీసర్లు అర్వపల్లి రాధాకృష్ణ, వ్యామసాని జనార్ధన్, రీజియన్ చైర్పర్సన్ శీమకుర్తి రాజమనోహర్, జోన్ చైర్మన్ పుల్లూరు సతీష్ కుమార్, పర్మినెంట్ ప్రాజెక్ట్ ఇంచార్జి జొన్నల ఉపేంద్రనాథ్ గుప్తా, చంద్రుపట్ల రోశయ్య, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్స్ యెలుగూరి మధుబాబు, సైఫా రాజశేఖర్, దొడ్డ రాజు పాల్గొన్నారు.అలాగే ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు పొద్దుటూరి నాగేశ్వరరావు, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, వాసవి క్లబ్ సభ్యులు కొత్తగుండ్ల భాస్కర్, గందే సురేష్, రామిడి శంకర్, చారుగుండ్ల జగ్గయ్య, బోనగిరి రమేష్, కొత్తూరు రామారావు, గ్రంధసిరి నరేందర్ కుమార్, కొత్త కొండ కుమార్, బోనగిరి కల్పన, కటకం అలేఖ్య తదితరులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో గరుకు స్థంభం దాతలుగా పొలిశెట్టి వెంకటేశ్వర్లు, కమల జ్యోతి, శ్రీ రామ్ మరియు నాగమల్ల జయశంకర్,సునీత దంపతులు వ్యవహరించారు. చంద్రుపట్ల సుధాకర్,శోభ దంపతులు అన్నప్రసాద వితరణ చేసారు.

**లక్కీ డిప్ లో స్వామి వారి పట్టు పంచ,పట్టు చీరలు బహుమతి**

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అక్కడకు వచ్చిన మహిళలకు రెండు లక్కీ డీప్ లు ఏర్పాటు చేసి గెలుపొందిన వారికి పట్టు వస్త్రాలు బహుమతిగా ఇవ్వడం జరిగినది.కార్య క్రమానికి అధిక సంఖ్యలో ఆర్యవైశ్య మహిళలు, దో నెంబర్ బస్తి భక్తులు హాజరయ్యారు.శ్రీ కృష్ణ భజన మందిరం కమిటీ సభ్యులు గోపగాని రాజు, సలేంద్ర వెంకన్న, మారగాని శ్రీను, కంటే రాజు, సామల రవితేజ, ఆవుల శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు డీకే శ్రీను, కీర్తి ప్రసాద్, సౌందర్యలహరి టీం మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# తుదిశ్వాసదాకా పార్టీ విస్తరణకు కృషి చేసిన పోటు ప్రసాద్

**సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం**

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**

పేద ప్రజలు, కార్మికులో మమేకమై తన తుదిశ్వాస వరకు వారి అభ్యున్నతి కోసం శ్రమించిన పోటు ప్రసాద్ ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయారు అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. సీపీఐ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు ఖమ్మం జిల్లా మాజీ కార్యదర్శి స్వర్గీయ పోటు ప్రసాద్ ప్రథమ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక చంద్ర రాజేశ్వ రరావు భవన్ లో వర్ధంతి సభ నిర్వ హించారు. తొలుత పోటు ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విశ్వనాథం మాట్లా డుతూ విద్యార్థి నాయకుడిగా, కార్మిక సంఘం నాయకుడిగా పేద ప్రజలను మమేకం చేసి పోరాటాల వైపు నడిపిన వ్యక్తి ప్రసాద్ అని ఆయన సేవలను కొనియాడారు. తుదిశ్వాసవరకు ప్రజలకోసం పని చేసిన నేతలే త్యాగాలను, సేవలను నేటి తరం మర్చిపోకుండా ఆదర్శంగా తీసుకొని పేద ప్రజల పక్షాన నిలబడాలని పిలుపుని చ్చారు. ప్రసాద్ మృతి కమ్యూనిస్టు పార్టీ కి తీరనిలోటు అని, అయినా ఆశయాలు సాధించిన నాడే ఆయనకు నిజమైన నివాళులు అర్పించిన వారవుతామన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణ చంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు అన్నారపు వెంకటేశ్వర్లు, వరక అజిత్, నాయకులు డి చెన్నయ్య, వై ఎస్ గిరి, అనుముల సాయి, దామెర్డెడ్డి క్రాంతి, ఇరుకు రామారావు, సంజీ వరావు, రామాచారి, ఆదినారా యణ, అశోక్, రామారావు, కోమటి శ్రీను, అల్లీ వెంకటేశ్వర్లు, సత్యనా రాయణ, లాల్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల భూమి పూజ కార్యక్రమం

- పాల్గొన్న మాజీ వార్డ్ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్

**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)**



కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదేశాల అనుసారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇంది రమ్మ ఇళ్ల పథకంలో భాగంగా 16వ వార్డు న్యూ గొల్లగూడెం వార్డులో నివాసం ఉంటున్న టువంటి వారికి న్యూ గంగాబిషన్ బస్తిలో మంజూరైనటువంటి ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదా రులు భూమి పూజ కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా మాజీ వార్డ్ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్ దంపతులు పాల్గొని లబ్ధిదారులకు శుభాకాం క్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా మాచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ నమ్ము కుంటే ఏనాటికైనా పేదల పక్షాన నిలబడి నిజ మైన లబ్ధిదారులకు ఇలాంటి పథకాలు చేకూ రుతాయన్నారు.శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావు ఎల్లప్పుడూ పేదల పక్షాన నిలబడి ప్రజల బాగోగులు ఎప్పటికప్పుడు సమీ క్షిస్తారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తారా, పిట్టల శిరీష, అక్బర్, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ స్వీకరణ కొరకు మండలంలో 6 కేంద్రాలు ఏర్పాటు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**



గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ ఎన్నికల నిర్వహణ కొరకు సర్పంచ్,వార్డు మెంబర్స్ అభ్యర్థుల నుంచి నామినేషన్ లను స్వీకరించేందుకు జూలూరుపాడు మండల వ్యాప్తంగా 6 నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జూలూరుపాడు ఎంపీడీవో పురేటి అజయ్ ఒక ప్రకటనలో తెలిపారు. గుండెపుడి, అనంతారం, నల్లబండ బోడు, గాంధీనగర్ పంచాయతీల గ్రామాలకు గుండెపుడి పంచా యితీ కార్యాలయంలో, పాపకొల్లు, బొజ్యా తండా, అన్నారుపాడు, కొత్తూరు గ్రామం పంచా యతీలకు పాపకొల్లు పంచాయతీ కార్యాల యంలో, జూలూరు పాడు, వెంగన్నపాలెం,వి నోభ నగర్,సూరారం గ్రామ పంచాయతీలకు జూలూరుపాడు పంచా యతీ కార్యాలయంలో కాకర్ల, మాచినేని పేట, గురవాగుతండా, శంభుని గూడెం గ్రామపం చాయతీలకు కాకర్ల పంచాయతీ కార్యాల యంలో, పడమటి నరసాపురం, బేతాలపాడు, గుల్లరేవు, సాయిరాం తండా గ్రామపంచాయతీ లకు పడమట నరసాపురం పంచాయతీ కార్యా లయంలో, కొమ్ము గూడెం, కరివారి గూడెం,చింతల తండా,మాచినేని పేట తండా గ్రామపంచాయతీలకు కొమ్ముగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.సర్పంచ్,వార్డు అభ్యర్థుల నుంచి నామినేషన్ పత్రాలను స్వీక రించడం జరుగుతుందని ఎంపీడీవో పేర్కొన్నారు. అభ్యర్థులు తమ వెంట సరైన ధ్రువీకరణ పత్రాలతో నామినేషన్ స్వీకరణ కేంద్రాలకు వెళ్లాలని ఎంపీడీఓ అజయ్ సూచించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగాసీతారాములు

**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)** పట్టణంలో గోళ్ల .వెంకటేశ్వర రావు , సీతారావమ్మ దంపతుల కుమారుడు దిశా రిపోర్టర్ గోపి కృష్ణ యాదవ్, లిఖితల వివాహ వేడుకకు టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా. సీతారాములు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగాసీతారాములు

**సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)** భద్రాచలంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు భుక్యా బోగాల.శ్రీనివాసరెడ్డి-కృష్ణకుమారి దంపతుల కుమార్తె, సీవి ఆనంద్ -లలిత దంపతుల కుమారుడు వాసంతి వెడ్స్ నికిల్ వివాహ వేడుకల్లో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఘనంగా పోటు ప్రసాద్ ప్రథమ వర్ధంతి

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)** సిపిఐ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు, ఖమ్మం జిల్లా మాజీ కార్యదర్శి పోటు ప్రసాద్ ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో పోటు ప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థి, యువజన, కార్మిక రంగాల్లో సుదీర్ఘకాలం పనిచేసిన పోటు ప్రసాద్ అనేక పోరాటాలను నిర్మించారని, సమస్యల పరిష్కారంకోసం నిరంతరం శ్రమించారని తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, ఖమ్మం జిల్లా కార్యదర్శిగా సేవలందించి పార్టీ విస్తరణకు కృషిచేశారని, తన తుదిశ్వాస విడిచేవరకు కష్టజీవుల విముక్తికోసం పనిచేశారని కొనియాడారు. కమ్యూనిస్టు నేతగా నిబద్ధతతో పనిచేసి ఆదర్శనంగా నిలిచారని, ఆయన ఆశయాలకు పార్టీ శ్రేణులు పునరంకితం



కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, జిల్లా సమితి సభ్యులు కె రత్నకుమారి, గుత్తుల సత్యనారాయణ, దార శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, మంద నిర్మల, నూనావత్ గోవిందు, సపావట్ రవి, బానోత్ నెహ్రు, జర్పుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇన్‌ఛార్జిగా ప్రతాపని మోహన్‌రావు



**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)** ఇల్లందు నియోజకవర్గ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇన్‌ఛార్జిగా ప్రతాపని మోహన్‌రావును నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం జిల్లా కార్పొరేషన్ ఇన్‌ఛార్జ్ ప్రొద్దుటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యుల సంక్షేమం, ఆర్థిక పురోగతికి కార్పొరేషన్ చేపట్టిన పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా మోహన్‌రావు సమర్థవంతంగా పనిచేస్తారని విశ్వసిస్తున్నాం అని తెలిపారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రజలకి చేరేలా సమన్వయంతో ముందుకు సాగాలన్నారు.బాధ్యతలు స్వీకరించిన ప్రతాపని మోహన్‌రావు మాట్లాడుతూ సమాజ అభ్యున్నతి కోసం కృషి చేస్తానన్నారు. అర్హులైన పేద ఆర్యవైశ్య కుటుంబాలకు కార్పొరేషన్ పథకాలను పారదర్శకంగా అందించేందుకు నిబద్ధతతో పని చేస్తాను అని తెలిపారు. ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర చైర్మన్ కల్వ సుజాత, జిల్లా ఇన్‌ఛార్జ్ నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, యువజన సంఘం అధ్యక్షుడు నరేంద్రుల అను, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, శ్రీ హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ డైరెక్టర్ కందె రమేష్ తదితరులు పాల్గొన్నారు.






# కార్మిక వర్గ పోరాటాలు ఉధృతం చేయాలి : టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు కే.సూర్యం

**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శిక్షణ తరగతులు స్థానిక కొత్తగూడెం ఉర్దూఘర్లో ప్రారంభమయ్యాయి. ఆర్.మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మొదటి సెషన్ లో అంశం, కార్మిక చట్టాలు, మోడీ ప్రభుత్వం తెచ్చిన 4 కోడ్స్, పై క్లాస్కు అధ్యక్షులుగా వైగోపాలరావు టీచర్ గా రాష్ట్ర అధ్యక్షులు కే.సూర్యం ప్రారంభిస్తూ పాల్గొని మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న హక్కులు, వేతనాల చెల్లింపు చట్టం 1936, కనీస వేతనాలు చట్టం 1948, బోనస్ చెల్లింపు చట్టం 1963, సమాన పనికి సమాన వేతన చట్టం 1976, ఈ 4 చట్టాలను కలిపి మోడీ ప్రభుత్వం వేతనాల కోడుగా నిర్ణయించిందన్నారు. పారిశ్రామిక వివాదాల చట్టం 1947, ట్రేడ్ యూనియన్ యాక్ట్ 1926, ఇండస్ట్రియల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ 1946, ఈ మూడు చట్టాలను కలిపి పారిశ్రామిక సంబంధాల రూపొందించారు. ఎంప్లాయిస్ కాంపెన్ సేషన్, యాక్టు 1923, ఈఎస్ఐ యాక్ట్, 1948, తదితర 9 చట్టాలను కలిపి, సాంఘిక భద్రత కోడుగా రూపొందించారు. మిగతా 7 చట్టాలను కలిపి భద్రతా పని ప్రదేశం సంబంధించిన ఒక కోడుగా రూపొందించారు ఒక కోడుగా రూపొందించారు. ఈ కోడ్స్ కార్మిక వర్గానికి నష్టకరమైనవి, ఈ లేబర్ కోడ్స్ రద్దు కొరకు కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని సూర్య పిలుపునిచ్చారు.రెండవ సెషన్ అధ్యక్ష వర్గంగా నుపా భాస్కర్ క్లాస్ టీచర్గా సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేచ్చల రంగారెడ్డి ప్రస్తుత రాజకీయ పరిస్థితులు అనే అంశం బోధిస్తూ, పాలకవర్గ పార్టీలన్నీ కార్మికుల శ్రమను దోచుకోవడమే ప్రధాన ఎజెండాగా పెట్టుకుంటున్నారన్నారు. 3వసారి అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ కానీ చాలా రోజుల తర్వాత అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం గానీ, ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. మోడీ ప్రభుత్వం రైతు నల్ల చట్టాలను రైతులను లేకున్న చేస్తుందన్నారు తెచ్చి రైతులను తీవ్ర ఇబ్బందులను పెడుతుందన్నారు. దేశంలో ఈ మోడీ ప్రభుత్వంలో అన్ని రంగాలు కుదేలు అయ్యాయన్నారు. మోడీని నమ్ముకున్న అంబానీ ఆదానీలో మాత్రం అపర కుబేరులవుతున్నారన్నారు. కార్మిక వర్గం నాలుగు లేబర్ కోడ్స్ రద్దయ్యే వరకు పోరాడాల్సిన ఉందని కార్మిక వర్గానికి సిపిఐ ఎంఎల్ మాస్ లేని ప్రజాప్రంధా పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, మల్లెల వెంకటేశ్వర్లు చంద్రశేఖర్ రాజశేఖర్, వేముల గురునాథం మిట్టపల్లి రాజేందర్ బి మల్సూర్, వేల్పుల రమేష్, జరుపుల సుందర్ సంజీవరెడ్డి జాన్, రహమత్ సుజాత, ఉమా ఎల్లబాయ్, శ్యామ్, మదర్, బత్తుల ఆంజనేయులు, ఐలయ్య గొట్టె రవి, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక పోరులో సత్తాచాటుదాం

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస రావు**

**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)**

త్వరలో జరగనున్న సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటేందుకు సిద్ధం కావాలని, సిపిఐ మద్దతుదారులకు ఘనవిజయాన్ని అందించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల బాధ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో గురువారం జరిగిన లక్ష్మీదేవిపల్లి మండల గ్రామపంచాయతీ బాధ్యుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. మండల పరిధిలోని గ్రామాలకు కావాల్సిన మౌలిక వసతులు, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ఇప్పటికే 80శాతం మేర పనులు పూర్తి చేశారని, మరికొన్ని పనులు నిర్మాణదశలో ఉన్నాయని, ఈ అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకెళ్లడంద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధిపొందాలని సూచించారు. ప్రజలకు సేవలందించే అభ్యర్థులను ఎంపిక చేసి మద్దతు తెలపాలని, ప్రచార కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, జిల్లా సమితి సభ్యులు కె రత్నకుమారి, గుత్తుల సత్యనారాయణ, దార శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, మంద నిర్మల, నూనావత్ గోవిందు, సపావట్ రవి, బానోత్ నెహ్రు, జర్పుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మనందరికీ మంచి సందేశాన్నిచ్చిన నైనిక

## పర్యావరణ పరిరక్షణకు నైనిక కృషిని అభినందించిన కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)**

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంత ఉందనే విషయాన్ని తెలియజేస్తూ జిల్లాస్థాయి సైన్స్‌ఫేర్‌లో ప్రకృతి హరిత దీక్షకురాలు నైనిక రజావా ఇచ్చిన ప్రదర్శనకుగాను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సైన్స్ ఫేర్ ముగింపు సందర్భంగా జరిగిన సభలో కలెక్టర్ తన ప్రసంగంలో నైనిక రజావా గురించి ప్రస్తావించారు. పర్యావరణంపై గొప్పగా మాట్లాడుతూరు కాని మన జిల్లాలో ఎంతో అటవీ సంపద ఉన్నప్పటికీ ఏ ఒక్కరికి కూడా అటవీ ప్రాంతంలో పెరిగే పది ఔషధ మొక్కల పేర్లు కూడా తెలియవని అన్నారు. మనకు ఏదైనా అనారోగ్యం చేస్తే మందులు తెచ్చి వేసుకుంటామని, దానికి సైడ్ ఎఫెక్ట్స్‌కి మరో మెడిసిన్ వేసుకుని మొబైల్ చూస్తూ పర్యావరణం బాగోలేదని అనుకుంటాం తప్ప అయా చెట్ల గింజలను ఎలా సేకరించాలి, వాటిని మొక్కలుగా ఎలా తయారు చేయాలి, మొక్కలను నాటి పర్యావరణాన్ని ఎలా కాపాడాలి అనే అంశాలను ఎవరూ పట్టించుకోవడంలేదన్నారు. మనకు సాధ్యమైనంత వరకు ఔషధ మొక్కలతోపాటు అన్ని రకాల మొక్కల గింజలను సేకరించి, మొక్కలను నాటి పెంచడం ద్వారా



ఇలాంటి బాధలు పడాల్సిన అవసరం ఉండదని అన్నారు. మొక్కల పెంపకం వల్ల మనలో ఉన్న పని ఒత్తిడి తగ్గుతుందని, ఆరోపణలు, ఆవేశాలు అన్నీ తగ్గుతాయన్నారు. ఇతర దేశాల్లో ఔషధ మొక్కల పెంపకం ద్వారా డబ్బులు సంపాదిస్తున్నారని, మనకు ఎన్నో వనరులు అందుబాటులో ఉన్నందున ఆ దిశగా ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని సూచించారు.






# బాల్య వివాహాలు లేని భద్రాద్రి జిల్లాగా తీర్చిదిద్దుకుందాం

**-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేందర్**

**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)**

జిల్లాలో అన్ని ప్రభుత్వ యంత్రాంగాలు మరియు స్వచ్ఛంద సేవా సంస్థలు కలిసి బాల్యవివాహాలు జరగకుండా చూడాలని న్యాయ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేందర్ పిలుపునిచ్చారు.గురువారం జాతీయ బాల్య వివాహ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్ )సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల– పాల్వంచలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేందర్ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన అనేది ప్రజల భాగస్వామ్యంతో కూడుకున్న అంశమని, కావున ప్రజలు యువత కౌమార బాలబాలికలు అధికారులు ఇలా అందరి సమన్వయంతోటి సమిష్టి కృషితోటి ప్రయత్నం చేస్తే 2030 లోపే బాల్యవివాహాలను మనం భద్రాద్రి జిల్లాలో సమూలంగా నిర్మూలించవచ్చని పునరుద్ఘాటించారు. బాల్య వివాహ నిరోధక చట్టం 2006 గురించి, దాంట్లో ఉన్న కఠినతరమైన సెక్షన్ ల గురించి వివరించడం జరిగింది. ఎవరైనా ఈ చట్టాన్ని అధిగమించి బాల్యవివాహాలు చేసినట్లయితే జైలు శిక్ష మరియు జరిమానా విధించబడుతుందని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని బేటీ పడావో బేటి బచావో కార్యక్రమం ద్వారా ఆడపిల్లల యొక్క విద్య ఆరోగ్యం ఉపాధి అవకాశాల పట్ల నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు .బాల్య వివాహాలు ఎవరైనా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బాలల సమస్యల పరిష్కారానికి చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలపాలన్నారు.చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు అంబేద్కర్, సాదిక్ పాషా మాట్లాడుతూ బాల్య వివాహాలు అనేవి ఒక సామాజిక దురాచారం అని అనదిగా కొనసాగుతున్నటువంటి ఈ సాంఘిక దురాచారాన్ని అందరం కలిసి సమూలంగా నిర్మూలించాలన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అనునిత్యం గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని బాలల పరిరక్షణ విభాగం ద్వారా బాలలకు సేవలను అందిస్తున్నట్టు తెలిపారు .డిస్టిక్ హెల్త్ ఆఫీసర్ తుకారం రాథోడ్ చిన్న వయసులోనే వివాహం చేయడం వల్ల బాలికలకు శారీరక మానసిక ఆరోగ్య రుగ్మతలు వస్తాయని, సరైన పరిపక్వత లేక పుట్టే పిల్లలు కూడా అనేక రకాల లోపాలతో పుట్టడం వల్ల జీవితాంతం ఆ మనోవేదన అనుభవించాల్సి వస్తుంద న్నారు. కొన్ని సందర్భాల్లో మాత శిశు మరణాలు కూడా జరుగుతాయని ఈ నష్టాల వలన స్త్రీ పురుష నిష్పత్తి కూడా గణనీయంగా పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆడపిల్లలు కౌమార దశలో వచ్చి మార్పుల పట్ల ఆందోళన పడకుండా అంగన్వాడి ఆశా కార్యకర్తలు మరియు అందుబాటులో ఉన్న ఆరోగ్య కేంద్రాలలో నివృత్తి చేసుకోవాలని సూచించారు. రక్తహీనత రాకుండా పౌష్టికాహారం తీసుకుంటూ చక్కని ఆరోగ్యంతో చదివి తల్లిదండ్రులకు జిల్లాకు మంచి పేరు తేవాలని తెలిపారు షీ టీం ఎస్సై రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివే బాల బాలికలకు మత్తు పదార్థాలు సామాజిక మాధ్యమాలు చరవాణి వినియోగం పట్ల ప్రతి వారాంతంలో విషయాన్ని నిపుణులచే కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వారిని సరైన మార్గంలో ఉండేలా చూస్తున్నామని తెలిపారు. పిల్లలు ఎక్కువగా లవ్ అండ్ అట్రాక్షన్ కి గురవుతున్నారని చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. యువత భవిష్యత్తు పట్ల సరైన అవగాహనతోటి చదువుకోవాలని చెడు వ్యసనాలకు బానిసైతే జీవితం దుర్భరం అవుతుందని అన్నారు.. ప్రభుత్వ జూనియర్ కాలేజ్ పాల్వంచ ప్రిన్సిపల్ శంకర్ మాట్లాడుతూ చిన్న వయసులో బాల్యవివాహాలను చేయడం వలన బాలికలకు వచ్చే అనారోగ్య సమస్యలు మానసిక శారీరక ఇబ్బందులు మాతా శిశు మరణాలు రక్తహీనత సుఖ వ్యాధులు సంక్రమణం తదితర అంశాలపై వివరిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి బాలికలు తీసుకోవలసినటువంటి తగు జాగ్రత్తలపై సూచనలు చేశారు.ఎయిడ్ సంస్థ డైరెక్టర్ హరి ప్రసాద్ రావు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా జిల్లాలో గత మూడేళ్లగా బాల్యవివాహాల నిర్మూలన బాలలపై లైంగిక దాడి బాల కార్మిక వ్యవస్థ, బాలల అక్రమ రవాణాల, బాల్యవివాహాలు పై నిరంతరం క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ ప్రజలకు పిల్లలకు అందరికీ అవగాహన కల్పిస్తూ 2030 లోపే బాల్యవివాహ రహిత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాగా ప్రకటించడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు అందుకు సహకరిస్తున్న జిల్లా స్థాయి అధికారులందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో విజేతలైన వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రదానం మెమొంటోలు అతిథులు అందరి చేతులమీదుగా అందించడం జరిగింది . అనంతరం బాల్యవివాహాలకు వ్యతిరేకంగా అందరూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్, డైరెక్టర్ పోపూరి హరి ప్రసాద్ రావు, సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న , పంచాయతీ సెక్రటరీ వంశీకృష్ణ ,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఎస్సై లక్ష్మణ్, ఏఎస్ఐ నాగయ్య, 1098 కోఆర్డినేటర్ సందీప్ మరియు యూనిట్, ఉమెన్ హబ్ బాధ్యులు రూప , డీసీపీయూ యూనిట్, ఎయిడ్ సంస్థ సోషల్ మొబలైజర్స్ మోహన్, మాన్సింగ్, జ్యోతి, మౌనిక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.